# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | మంగళవారం, | పేజీలు: 08

సంపుటి: 3 సంచిక: 3 | ఆగస్టు 21, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




భారీ వర్షాల నేపథ్యంలో

# కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

- విద్యా సంస్థలకు సెలవులపై కలెక్టర్లదే నిర్ణయం
- పదిరోజుల్లో ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి
- 23, 24 తేదీల్లో నూతన "రెవెన్యూ" ముసాయిదాపై జిల్లాల్లో వర్క్ షాప్ లు.
- ఎల్ఆర్ఎస్ పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్
- భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, నూతన రెవెన్యూ చట్టం -2024 ముసాయిదా, ధరణి దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ శ్రీమతి శాంతి కుమారి మరియు జిల్లా కలెక్టర్లతో మంగళవారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఐదు రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే నిర్ణయాన్ని కలెక్టర్లు తీసుకోవాలని సూచించారు.

గత రాత్రి నుంచి గ్రేటర్ హైదరాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసినా వీలైనంత మేరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రిగారు కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. జిల్లా కలెక్టర్లు ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలిసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రతి కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ విధమైన సహాయం కావాలన్న రాష్ట్ర రాజధానికి ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని మంత్రి గారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న నూతన రెవెన్యూ చట్టం 2024 పై ప్రజల నుంచి విస్తృత స్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలని ఇందులో భాగంగా ఈ నెల 23, 24 తేదీల్లో ఆయా జిల్లాల్లో స్థానిక పరిస్థితులను బట్టి నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై వివిధ రంగాల మేధావులతో వర్క్ షాప్ నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు.

ధరణి సమస్యలపై గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తులతో పాటు ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిన దరఖాస్తులను వచ్చే పదిరోజుల్లో పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. తిరస్కరించిన దరఖాస్తులకు సరైన కారణాలను తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దరఖాస్తుల పెండింగ్ అధికంగా ఉందని ఈ జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ను ఆదేశించారు. లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే లేఅవుట్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బంధీగా చర్యలు తీసుకోవాలి. ఎల్ఆర్ఎస్ క్షేత్రస్థాయి తనిఖీల కోసం స్పెషల్ టీమ్ లతో పాటు హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేసుకోవాలి.

మొత్తం ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ను పర్యవేక్షణ అధికారిగా నియమించాలని సీఎస్ గారికి సూచించారు. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో అవసరమైన మేరకు డాక్యుమెంట్లు ఇవ్వని పక్షంలో ఇప్పుడు తీసుకుని ఎల్ఆర్ఎస్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆప్ (%ూజూజూ%) లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద మొదటి దశలో వంద ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ఇందులో ఎదురయ్యే మంచి చెడులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవాలని అధికారులను సూచించారు. గత ప్రభుత్వంలో 2020 లో ఎల్ఆర్ఎస్ కోసం దాదాపు 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని గత నాలుగు సంవత్సరాలుగా ఈ దరఖాస్తులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదని దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు.

# పేదల జీవితాల్లో మార్పు తేవడమే లక్ష్యం

మెరుగైన శిక్షణ, సుస్థిర జీవనోపాధి కల్పిస్తాం

పేదలతో నాది పేగు బంధం- మంత్రి సీతక్క

నాలుగు వేల నిరుపేద కుటుంబాలకు బ్రాక్ వెన్నుదన్ను

సెర్ప్ తో అవగాహన కుదుర్చుకున్న బ్రాక్ ఇంటర్నేషనల్



నిరుపేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేసారు. పేదరికం నుంచి వచ్చిన తనకు పేదలతో పేగు బంధం ఉందన్నారు. బహు రూపాల్లో ఉన్న పేదరికాన్ని రూపుమాపే దిశలో తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేసారు. పేదరిక నిర్మూలన కోసం తమ ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో పాలుపంచుకోవాలని స్వచ్ఛంధ సంస్థలకు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (%ూజుఞా%), పలు దేశాల్లో పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తున్న బ్రాక్ ఇంటర్నేషనల్ అనే అంతర్జాతీయ సంస్థ అవగాహన కుదుర్చుకున్నాయి. ఈ అవగాహన మేరకు తెలంగాణ లోని కొమురం భీం ఆసిఫాబాద్, ములుగు, నాగర్ కర్నూల్, నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల్లో ప్రయోగాత్మకంగా నాలుగు వేల అత్యంత పేద కుటుంబాలను గుర్తించి వారిని పేదరికం నుంచి బయటకి తెచ్చేలా బ్రాక్ పనిచేయనుంది. మూడు సంవత్సరాల కాలం పాటు ఆయా కుటుంబాలకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం మొదలుకుని మెరుగైన జీవనోపాధి కల్పించే దాకా అన్ని విధాలుగా బ్రాక్ సహాయ సహకారం అందిచనుంది. దానికి సంబంధిచిన విధి విధానాలపై చర్చ జరగ్గా మంత్రీ సీతక్క పలు కీలక సూచనలు చేసారు. పేదరిక నిర్మూళన విధి విధానాలు నగరాల్లో రచిస్తే సరిపోదని..క్షేత్ర స్థాయిలో ప్రజలేమి ఆశిస్తున్నదానికి అనుగుణంగా కార్యచరణ సిద్దం చేయాలని సూచించారు. ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా సమాజంలో ఇంకా అసమానతలు పెరగడం, పేదరికం ఉండటం బాధకరమన్నారు. ఆర్దిక రంగంలో దేశం దూసుకపోతున్నా...నిరుపేదలకు, అట్టడుగు వర్గ ప్రజలు కనీస అవసరాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. మారిన అవసరాల నేపథ్యంలో సామాన్యులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బహు రూపాల్లో ఉన్న పేదరికాన్ని అంతమొందించేందుకు తమ ప్రభుత్వంలో కలిసి పని చేయాలని స్వచ్ఛంధ సంస్థలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, ప్రజా సంఘాలు, సేవా సంస్థలు అంకితభావంతో పని చేస్తే పేదరికం అనేది ఉండదన్నారు. పేదలకు నైపుణ్య శిక్షణ ఇచ్చి సుస్థిరమైన జీవనోపాధి కల్పించే దిశలో తమ ప్రభుత్వానికి చేయుతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రీ సీతక్కతో పాటు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, పలు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, డీఆర్డీఓలు, బ్రాక్ ఇంటర్నేషల్ సంస్థ ఇండియన్ హెడ్ శ్వేతా బెనర్జీ, ఆగాఖాన్ ఫౌండేషన్ సీఈఓ టిన్ని స్వప్నా, ప్రధాన్, క్రిస్ప్ సంస్థల ప్రతినిధులు పాల్గోన్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులపై తాము చేసిన అధ్యయన వివరాలను పంచుకున్నారు. అయితే తెలంగాణలో పేదలకు మెరుగైన శిక్షణ ఇచ్చి వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు ముందకు వచ్చిన అంతర్జాతీయ సంస్థ బ్రాక్, ఇతర సంస్థల ప్రముఖులను మంత్రి అభినందించి సత్కరించారు.



సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో మరో భూమ్ రాబోతుంది

నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పదివేల కోట్లు కేటాయంపు

మెట్రో పొడగింపు తో పాటు ఫ్యూచర్ ముచ్చర్ల,వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయలకు శ్రీకారం

మూసి ప్రక్షాళనకు ప్రణాళికలు

భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులతో అంతర్జాతీయ నగరంగా హైదరాబాద్

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్, ఆగస్టు 20: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటి మరియు పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు తీసుకుంటున్న విప్లవాత్మకమైన నిర్ణయాలతో హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ రంగంలో మరో భూమ్ రాబోతుందని రాష్ట్ర నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అంతే గాకుండా నిర్మాణ రంగంలోనూ గణనీయమైన వృద్ధి కనిపిస్తోందని ఆయన చెప్పారు. మంగళవారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో 'తెలంగాణ గోయింగ్ గ్లోబల్' అనే థీమ్‌తో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) తెలంగాణ రాష్ట్ర సదస్సుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు హాజరయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా సదస్సు నుద్దేశించి మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో జరుగుతున్న అభివృద్ధి కనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోనీ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో మౌలిక సదుపాయాల కల్పనకు గాను ఏకంగా పది వేల కోట్లు కేటాయించిందని ఆయన వెల్లడించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, 162 కిలోమీటర్ల పొడవైన నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు, పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, హైదరాబాద్ మెట్రో రైలు, తాగునీటి సరఫరా వంటి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు పునాది వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఆయన కొనియాడారు. కృష్ణా మరియు గోదావరి నదుల ఉభయ నదుల నుండి హైదరాబాద్ కు తీసుకొచ్చిన ఘనత కుడా ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. రాష్ట్రంలో కొత్తగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో హైదరాబాద్‌కు ముచ్చెర్ల వద్ద ఫ్యూచర్ సిటీ, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, మెట్రో రైల్ విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులతో సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ తరహా ప్రాజెక్టులు హైదరాబాద్ కే పరిమితము కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న టైర్-2, టైర్-3 నగరాల్లో కూడా అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాయని, ఇవి గణనీయమైన అభివృద్ధిని సాధించగలవని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కృషితో తెలంగాణ వ్యాప్తంగా ఐటీ, సాఫ్ట్‌వేర్, తయారీ రంగాల్లో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉద్ఘాటించారు. తెలంగాణకు ప్రతిష్ఠాత్మకమైన రీజినల్ రింగ్ రోడ్డును తీసుకురావడంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ముఖ్యపాత్ర పోషించారని, సదస్సులో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న క్రెడాయ్ సభ్యులు పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని క్రెడాయ్ సభ్యులకు ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. "మీ వ్యాపారం మరియు భవన నిర్మాణ కార్యకలాపాలన్నింటిలో, మా ప్రభుత్వం మీ వెంటనే ఉంటుందని మంత్రి ఉత్తమ్ భరోసా ఇచ్చారు. తెలంగాణలో పట్టణీకరణ వేగవంతంగా రూపాంతరం చెందుతుందని ఇప్పటికే సుమారు 45% పట్టణ ప్రాంతాలుగా మారాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ మరియు నిర్మాణరంగాల పాత్ర అని ఆయన ప్రశంసించారు.

29 వ రాష్ట్రంగ ఆవిర్భవించిన తెలంగాణా రాష్ట్రం త్వరితగతిన పురోగతి సాధించడం స్వాగతించాల్సిన అంశమన్నారు. ఒక్క హైదరాబాద్ కే అభివృద్ధి ని పరిమితము చెయ్యకుండా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా పని చేయడం నుండి రాష్ట్రపతి భవన్‌లో పని చేయడం వరకు తన విభిన్న అనుభవాల గురించి మాట్లాడాతూ తెలంగాణ ప్రపంచస్థాయికి ఎదగడానికి ఎంతో సమయం పట్టదని ఆయన చెప్పారు. హైదరాబాద్ తో పాటు తెలంగాణాకు వృద్ధి రేటులో ప్రపంచ వ్యాప్త గుర్తింపు లనిస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్ స్థాయిని మరింత పెంచేందుకు ప్రభుత్వం అనేక వినూత్న చర్యలకు ప్రణాళికలు రూపొందిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈప్రభుత్వం పారదర్శకంగా ఉంటుందని అందరికి అందుబాటులో ఉండి ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు పోతున్నదన్నారు. రాష్ట్రఅభివృద్ధికి అవరోధంగా ఉన్న అడ్డంకులు, తొలగించేందుకు సమిష్టి గా పనిచేస్తామని ఆయన చెప్పారు. పరిశ్రమలు లేవనెత్తిన ఆందోళనలను ఉద్దేశించి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గ్రోత్ కారిడార్, పెరి అర్బన్ జోన్లలో బిల్డింగ్ కవరేజీ పరిమితులు, వ్యవసాయ లేఅవుట్‌లు మరియు జిహెచ్ఎంసితో సహా రాష్ట్రవ్యాప్తంగా జోనింగ్ నిబంధనలకు సంబంధించిన సమస్యలు న్యాయబద్ధమైనవని, వాటిని ఈ సమావేశంలో తీసుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఎనిమిది నెలల్లోనే తెలంగాణలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. పెను సవాల్ గా మారిన నిరుద్యోగ సమస్యను సమిసి పోయేలా చేసేందుకు అనేక మార్గాలలో చర్యలు చెప్పట్టామన్నారు.



ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో అధికారులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదు.. పాటించేలా అధికారులను ఆదేశించాలని %ఎతీజూం% నాయకుడు మందకృష్ణ మాదిగ ఈరోజు ఉదయం ప్రజాభవన్ లో పోటీ పరీక్షల అభ్యర్థులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి విజ్ఞప్తి చేశారు..మందకృష్ణ విజ్ఞప్తిని పరిశీలించిన డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులతో మాట్లాడి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

# సెక్రటేరియట్ లో తెలంగాణ తల్లి విగ్రహం డిసెంబర్ 9న ఏర్పాటు.

## పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : సెక్రటేరియట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం నాడు విగ్రహ విగ్రహ ఏర్పాటు కోసం సెక్రటేరియట్ ఆవరణను పరిశీలించారు. డిసెంబర్ 9 వ తేదీన సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే ప్రకటించారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో మరోసారి తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు అంశాన్ని సీఎం ప్రస్తావించారు. ఇందులో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సచివాలయ ఆవరణను సీఎం పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు స్థలం, ఏరియా డిజైన్ ప్రణాళికలపై అధికారులతో చర్చించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని సీఎం సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్

# మూసీ రివర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీగా దానకిషోర్

## పలువురు ఐఏ ఎస్ అధికారుల బదిలీ

పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ ఎంసీ కమిషనర్ అమ్రపాలిని హెచ్ ఎండే జాయింట్ కమిషనర్ గా రిలీవ్ చేసింది. పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ కు మూసీ రివర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీగా నియమించింది. హెచ్ ఎండీ ఏ కమిషన్ సర్ఫరాజ్ అహ్మద్ను హైదరాబాద్ గ్రోత్ కారిడార్ ఎండీ గా నియమించింది.

వెయింటింగ్ లో ఉన్న ఛా హట్ బాజ్ పాల్ ను కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ గా నియమించింది. నారాయణ పేట అడిషన్ కలెక్టర్ (లోకల్ బాడీస్) మయాంక్ మిట్టల్ ను బదిలీ చేసి జలమండలి ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్ గా నియమించింది.

# మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం.

**-స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 20): మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నేతలు పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంస్కరణ కార్యక్రమాలను చేపట్టి చిరస్మరణీయంగా నిలిచారని జీవితకాలం గుర్తుండి పోయే విధంగా దేశంలో కులాలు మతాలు స్వేచ్ఛగా జీవించే విధంగా రాజీవ్ గాంధీ కలలు కన్నాడని, దేశం కొరకు ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని త్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అసెంబ్లీ ముందు ఏర్పాటు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శీనన్న, అడ్వకేట్ తెలంగాణ ఉద్యమకారుడు రాజేందర్, యువ నేత వటవర్లపల్లి సర్పంచ్ చత్రు నాయక్, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, కొండూరు శేఖర్, లింగం, వార్డ్ కౌన్సిలర్ వెంకటేష్ , బాబా, అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్, చోటు భాయ్ ,కాజా భాయ్, సాధిక్, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవగాంధీ 80వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణా రావు...

తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి, ఆగస్ట్ 20: రాజీవగాంధీ జయంతి పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణంలోని బస్ డిపో దగ్గర గల రాజీవగాంధీ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు"""జువ్వాడి కృష్ణా""" రావు......ఆనాటి రాజీవగాంధీ పరిపాలనలో శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందింది అని, మచ్చ లేని నాయకులలో రాజీవగాంధీ ఒకరని చెప్పుకోచ్చారు అయన చేసిన గొప్ప గొప్ప పనుల వల్లనే హైదరాబాద్ లోని విమానాశ్రయానికి అయన పేరు పెట్టి, ప్రజల్లో అయన పేరు నిలిచివుండేలా ప్రభుత్వం కృషి చేసింది అని మీడియా ముఖంగా చెప్పారు.... కార్యక్రమంలో రైతు మిత్ర (కాంగ్రెస్ ) సంగం అధ్యక్షులు ", పొట్ట రాజేశ్వర్ " మెట్ పల్లి పట్టణ కౌన్సిలర్లు యామరాజయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, ప్రధాన కార్యదర్శి తుమ్మనాపెల్లి రాంప్రసాద్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమిడి శివకుమార్, అచ్చ లింగం తదితరులు పాల్గొన్నారు....



# బదిలీపై వెళుతున్న ఏఈఓ ప్రశాంత్ కు ఘన సన్మానం.



తెలంగాణ కెరటం: రాయపోల్ ప్రతినిధి:ఆగస్టు 20 బదిలీపై మరో చోటుకి వెళుతున్న రాయపోల్ మండల కేంద్ర వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ ను నాయకులు. రైతులు మంగళవారం రైతు వేదిక కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గత 8 సంవత్సరాల నుంచి రాయపోల్ మండల కేంద్ర ఏ ఈ ఓ గా బాధ్యతలు చేపట్టి ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వెట్లకు ఎంతో వ్యవసాయపరంగా వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని రైతులకు అంది విధంగా కృషి చేశాడని. ఆయన రైతులకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. రైతులకు తెలువని సమాచారం కూడా ఆయన్ని స్వయంగా ఫోన్ ద్వారా తెలుసుకొని సమస్యలను పరిష్కరించేవాడని అలాంటి మంచి వ్యక్తి మరోచోటికి బదిలీ కావడం ఎంతో బాధాకరంగా ఉందని పేర్కొన్నారు. ఇక్కడ తెచ్చుకున్న పేరును అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవాలని బదిలీపై వెళ్తున్న ఏఈఓ ప్రశాంతును పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్ అను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత మాట్లాడుతూ తాను మొదటగా రాయపోల్ క్లస్టర్ కు వచ్చినప్పటి నుంచి ప్రతి రైతు నాయకులు. మీడియా మిత్రులు అందరూ సహకరించాలని మనందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. 8 సంవత్సరాలుగా బాధ్యతలు చేపట్టిన తనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్లస్టర్ పరిధిలోని రైతులు నాయకులు సహకారం అందించడం సంతోషం కలిగించిందని. ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన రైతులకు ఇలాంటి అవసరం ఉన్న ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే వెంటనే వాటి వివరాలు రైతులకు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తుడుం నర్సింగారావు. సీనియర్ నాయకులు సత్తు అశోక్ రెడ్డి. మండల నాయకులు జగపతి రెడ్డి. బాసం నరసింహారెడ్డి. కొత్తపల్లి సత్యం. వడ్డేపల్లి లింగం. దాసరి బాల్ నర్సయ్య. గడ్డమీద దుర్గయ్య. గడ్డి వెంకట్ రెడ్డి. వడ్డేపల్లి రాజా గౌడ్. నీల స్వామి. కొత్తపల్లి స్వామి. క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు నాయకులు తదితరు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 20 బీజేపీమండల అధ్యక్షులు పైడిపెల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో చిగురుమామిడి మండల రైతు వేదిక ముందు రైతులతో కలిసి ధర్నాలో పాల్గొన్న కోమటిరెడ్డి రాం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాశీగానికి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పి మాట తప్పిందని ,కొద్ది మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు రైతుల ఓట్ల కోసం రుణ మాఫీ హామీ ఇచ్చి నిబంధనల పేరుతో అనర్హులను చేసి రైతులకు దగా చేస్తుందని ,ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా వర్తింప చేయాలని ఆన్నారు .రేషన్ పేరుతో ,ఐటీ పేరుతో ,ఉద్యోగస్తుల పేరుతో,భార్యభర్తను వేరు చేసి తలా లక్ష ఇలాంటి షరతులతో రైతులను పథకానికి దూరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుందని అదే జరిగితే భారతీయ జనతా పార్టీ రైతుల కోసం బీజేపీ పోరాటం చేస్తుందని అందరికీ రెండు లక్షలూ స్కీమ్ వర్తించే దాకా విశ్రమించేది లేదని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 47 లక్షల పైగా రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 22 లక్షల మందికి మాత్రమే 17934 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగింది. మిగతా రైతులందరికీ రుణమాఫీ కాలేదు. అసలు రైతుబంధు ఇవ్వాల్సిన ప్రభుత్వం రైతుబంధు పైసలను రుణమాఫీకి వాడుకొని రైతులను మరోపక్క మోసం చేసింది కాబట్టి ఇప్పటికైనా రెండు లక్షల రూపాయల రుణమాఫీ కి ఎవరైతే అర్హులు ఉన్నారో వాళ్ళందరికీ ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రుణమాఫీ చేయాలని చెప్పేసి భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,ఉపాధ్యక్షులు కంది శంకర్,వడాల శ్రీనివాస్,విశ్వకర్మ సెల్ మండల కన్వీనర్ సదాచారి, కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గశీదే చిరంజీవి, గంద్రోత్ రామన్న,బూత్ అధ్యక్షులు


కర్నకర్,రమేష్,రవీందర్,శేఖర్,సునీల్,సాగర్ రెడ్డి, రాజయ్య,నాయకులు రామ్ రెడ్డి,పిచూ రాజీ రెడ్డి,కొత్త రాజు, చేంద్ర రెడ్డి,శ్రీకాంత్,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ :గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు.. రేపే లాస్ట్ డేట్



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 20 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని టీజీ టీ డబ్ల్యూ ఆర్ జె సి బాలుర గురుకులంలో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశానికి రేపు స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుమలత ప్రియదర్శిని మంగళవారం తెలిపారు. ఎంపీసీలో 20 బైపీసీలో03 సీట్లు ఖాళీ ఉన్నాయని చెప్పారు. అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. రేపు గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు పూర్తి వివరాల కోసం 8333925393 ఈ నెంబర్ కి సంప్రదించగలరు

# 42 వ తారీకు రక్తాన్ని దానం చేసిన సహాయ పౌండేషన్ అధ్యక్షుడు టక్కరి శివప్రసాద్




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. 42'వ సారి "ఓంపాజిటివ్" రక్తదానం చేసిన "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "టంకరి శివప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కల్వరాల గ్రామానికి చెందిన "11 నెలల చిన్న బాబూ" కి అనారోగ్యంతో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని "ఏస్,వి,ఎస్" ఆసుపత్రిలో చేరగా వైద్య పరీక్షలునిర్వహించిన అక్కడి వైద్యులు బాబూకి రక్తం చాలా తక్కువగా ఉంది బాబుకి "ఓంపాజిటివ్" రక్తం అవసరం పడుతుందని వైద్యులు నిర్ధారించగా ఈ విషయం తెలుసుకున్న "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "టంకరి శివప్రసాద్ యాదవ్'' వెంటనే స్పందించి మహబూబ్ నగర్ రామచంద్రపూర్ గ్రామం నుంచి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి "ఓంపాజిటివ్" రక్తదానం చేసి పేషెంట్ బాబు ప్రాణాలు కాపాడటం జరిగింది. దీంతో కలిపి ఇప్పటికీ "నలభై రెండవ(42)సారి" రక్తదానం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. 42 సార్లు రక్తదానం చేసిన టక్కరి శివప్రసాదను పలువురు అభినందించారు.

# మాగనూరు మండల ఎస్సైగా అశోక్ బాబు.

**-జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మగనూర్ నూతన ఎస్సై అశోక్ బాబు**



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. మాగనూరు నూతన ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై అశోక్ బాబు ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతం ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపి మాగనూరు మండలంలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజా సమస్యల పరిష్కరించే విధంగా చూడాలని తెలిపారు. ఇంతకుముందు మాగనూరు ఎస్సైగా ఉన్న అబ్దుల్ ఖాదర్ లాంగ్ లీవ్ లో వెళ్లడం వల్ల జడ్చర్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న అశోక్ బాబు మాగనూరు నూతన ఎస్సై గా రావడం జరిగింది.

# సిరిపురం ఎర్రోళ్ల లక్ష్మణ్ సన్మానం



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 20 మర్పల్లి మండలానికి స్వచ్ఛ విద్యాలయ ట్రక్కు ప్రారంభోత్సవం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని మర్పల్లి మండలంలోని %గ్లానూ% స్కూల్లో ప్రారంభం కావడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి సహకరించిన శ్రీ గౌరవనీయులు కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఇంచార్జ్ రాములు ముదిరాజు ని సన్మానించడం జరిగింది సిరిపురం ఎర్రోళ్ల లక్ష్మణ్ మల్లేష్ యాదవ్ రమేష్ రెడ్డి రమేష్ వీరేశంఎంఈఓ విద్య సాగర్ ప్రధానోపాధ్యాయులు కె.వి. ర్ ఎం ఎం. సభ్యులు శేఖర్ సంగమేశ్ రమేష్ వీరేశం

# దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే దానికి కారణం మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ : ప్రభుత్వ విప్ అడ్లూరి



తెలంగాణ కెరటం ఆగష్టు 20 దర్మపురి నియ్జోజక వర్గ ప్రథినిది భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించు కుని జగిత్యాల జిల్లా దర్మపురి నియ్జోజక వర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅథితిగా ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ ఏ లక్ష్మన్ కుమార్ హాజరైనారు ముందుగా దర్మారం వెల్గటూర్ మండలాల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెష్ పార్టి నాయకులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి అద్వర్యంలో వెల్గటూర్ మండల కాంగ్రెష్ నాయకులు దర్మారం మండల కేంద్రంలో మండల కాంగ్రెష్ పార్టి అద్యక్షులు అద్వర్యంలో ఆయా మండలాల కార్యకర్తలు జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంచారు
ఈ సందర్బగా మాజీ ప్రదాని రాజీవ్ చిత్రపఠానికి పూలమాలవేసి నివాలీలు అర్పించారు అనంతరం ప్రభుత్వ విప్ దర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతు భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని,దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమనీ, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చారని,రక్షణ రంగంలో అత్యాధునిక ఆయుదాలను సమ కూర్చి దేశాభివృద్ధికి దోహదపడ్డారనీ, వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఈ సందర్భంగా తెలిపారు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ నూతన యాప్ ఇన్స్పెక్షన్ ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**-అడిషనల్ కలెక్టర్ కరీమా అగ్రవాల్ (లోకల్ బాడీస్)**





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఖాళీ స్థలం కొనుగోలు చేసిన వారు 2020 సంవత్సరంలో వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఆన్లైన్ లో నమోదు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎల్ఆర్ఎస్ ఇన్స్పెక్షన్ యాప్ విధానాన్ని అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ మున్సిపల్ కమిషనర్ ప్రేరణ తో కలిసి ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేశన్ స్కీం) దరఖాస్తును నేరుగా ఫీల్డ్ మీదకు వెల్లి ఆన్లైన్ లో దరఖాస్తు దారిని స్థలం వివరాలను ఎల్ఆర్ఎస్ ఇన్స్పెక్షన్ యాప్ లో నమోదు చేయు విధానం పరిశీలించారు. అందులో భాగంగా టీచర్స్ కాలనీలో ధరకాస్తు దారుని స్థలం వివరాలను అనగా లేయవుట్ డాక్యుమెంట్స్,ఒనర్షిప్ డాక్యుమెంట్,EC,స్థలం ఫోటోలు,స్థలం లొకేషన్ వంటి తదితర వివరాలను ఎల్ఆర్ఎస్ ఇన్స్పెక్షన్ యాప్ లో నమోదు చేయటాన్ని పరిశీలించారు. వారి వెంట నస్రీన్ భాను,దేవరాజు(టిపిఓ ) తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది & ఇరిగేషన్ ఇతర అధికారులు ఉన్నారు.

# ఆంక్షలు లేకుండా రైతు రుణ మాఫీ చేయాలి. తెలంగాణ రైతు సంఘం



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని కోరుతూ నారాయణపేట జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో హైమవతి డివిజనల్ వ్యవసాయ అధికారి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల పంటల ఋణ మాఫీ పథకము జిల్లాలో అర్హులై ఉన్న వారికి కూడా చాలామందికి రుణమాఫీ కాలేదు అన్నారు గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాలు ఏర్పడిన రేషన్ కార్డు లేకపోవడం వలన రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ని ప్రామాణికం తీసుకోవడం వలన చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు అట్లాంటి రైతులను గుర్తించి రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు గత ఐదు సంవత్సరాల కాలంలో తీసుకున్న పంట రుణాలు మాత్రమే ప్రభుత్వం మాఫీ చేస్తుండడంతో అంతకుముందు తీసుకున్నటువంటి రుణాలు బాకీలు పడ్డటువంటి రైతులు చాలామంది ఉన్నారు కాబట్టి ప్రభుత్వం అట్లాంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల కంటే ఎక్కువ అప్పు ఉన్నారైతులు మిగతా అప్పు బ్యాంక్ కు చెల్లిస్తేనే రెండు లక్షల ఋణ మాఫీ చేస్తామన్న ప్రభత్వ నిబంధనను సడలించి ప్రభుత్వము ప్రకటించిన రెండు లక్షల ను రైతుల ఖాతలలో జమ చేయాలని కోరారు.ఎన్నికల సందర్భంగా అనేక సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ హామీని ఇచ్చింది కానీ అధికారంలోకి వచ్చాక అనేక నిబంధనలు పెడుతూ అర్హులైనటువంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి ఆందోళన చేవడతామని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం నాయకులు మహేష్, శివప్ప, బొమ్మన్ పాడ్ బాల్ రామ్, శివ కుమార్ లాలప్ప రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నారాయణపేట లోని విద్యార్థులకు కంటి పరీక్షా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలోని ఐదవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంటిలో గల దృష్టిలోపాలను నేత్ర పరీక్షల ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం అమలు జరిపే విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో ఐదు నుండి పదవ తరగతి చదివి విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వేణుగోపాల్, డాక్టర్ సాయిరాం, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ మోనేష్, గోవిందరాజు, ఏఎన్ఎం రామేశ్వరి, అత్తాల్మిక్ నాగరాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.........

# రుణమాఫీ పై అపోహలు వద్దు.

-మండల వ్యవసాయ శాఖ అధికారి రాజు నారాయణ.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 20: మెదక్ జిల్లా రామయంపేట మండల వ్యవసాయ కార్యాలయంలో రైతు రుణమాఫీ ఫిర్యాదుల కేంద్రం పరిష్కార వేదిక ఏర్పాటు చేసిన సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ మాట్లాడుతూ రైతు రుణమాఫీ కి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్న సందేహాలు ఉన్న మండల వ్యవసాయ కార్యాలయాన్ని సందర్శించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని వివిధ సాంకేతిక కారణాలవల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ నిధులు జమ కాలేదని ఈ రైతులందరూ మొదటగా ఆధార్ కార్డు వివరాల తో మండల వ్యవసాయ కార్యాలయంలో రుణమాఫీ స్థితిని తెలుసుకోవాలని ఒకవేళ ఆధార్ కార్డుకు రుణ ఖాతాకు పేర్లు సరి పోనట్లయితే తమ ఆధార్ కార్డు వివరాలతో పాటుగా ఇతర గుర్తింపు కార్డులను కూడా జత చేయవలసి ఉంటుంది, అదేవిధంగా రేషన్ కార్డు లేని కారణంగా ఎవరైనా రైతుల రుణమాఫీ ఆగినట్లయితే తమ కుటుంబ సభ్యుల యొక్క అందరి ఆధార్ కార్డులను అందజేయాల్సి ఉంటుంది ఎవరైనా రైతుల యొక్క పట్టాదారు పాస్ పుస్తకం లేనట్లయితే అప్లికేషన్ ఫారం తో తమ పట్టాదారు పాస్ పుస్తకం జతచేసి అందజేయాల్సి ఉంటుంది రెండు లక్షలు పైబడి పంట రుణం కలిగిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వం నుండి రెండు మూడు రోజుల్లో ఆదేశాలు రాగానే రెండు లక్షల ఫోను మిగతా రుణమును సంబంధిత బ్యాంకుల్లో జమ చేయాల్సి ఉంటుంది. ఇట్టి విషయంపై ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే రైతులందరికీ సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ ఫిర్యాదు కేంద్రం మరియు పరిష్కార వేదిక నందు మండలానికి చెందిన వివిధ రైతుల యొక్క రుణమాఫీకి సంబంధించిన విజ్ఞప్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులతో పాటుగా వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతులు పాల్గొన్నారు అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.

# కోమటిపల్లి గ్రామం, తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి. ప్రజల కోరిక.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 20: రామయంపేట్ మున్సిపల్ నుండి కోమటిపల్లి, కోమటిపల్లి తండా, రామాయంపేట తండా మున్సిపల్ నుండి వేరు చేసి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ప్రజల యొక్క ఆవేదన. కోమటిపల్లి గ్రామ ప్రజలు మరియు రెండు తండాల ప్రజలు పార్టీలో ఉన్నందున వారికి వచ్చే చిన్న చిన్న ఉపాధి హామీ పనులు మరియు చిన్న సన్నకారు రైతులు ఇంటి బిల్లులు నల్లబిళ్ళలో అధికంగా వస్తున్నాయని వారి యొక్క ఆవేదన, కోమటిపల్లి , ఈ రెండు తండాలను వేరు చేస్తామని గత ప్రభుత్వం చెప్పినప్పటికీ అప్పుడున్న ఎమ్మెల్యే , కోమటిపల్లి, రెండు తండాలను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయించలేకపోయింది. ప్రస్తుతం ఉన్నటువంటి ఎమ్మెల్యే రోహిత్ ఇట్టి విషయంలో చొరవ తీసుకొని ఇబ్బంది పడుతున్న ఈ ప్రజలకు రామాయంపేట మున్సిపల్ నుండి తొలగించి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఇక్కడ ఉన్నటువంటి ప్రజలు రోహిత్ అన్నకి విన్నవించుకుంటున్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నురేష్ నాయక్. సుకుమార్, ఆర్ గట్టు, శ్యామ్, ఆర్ పరుశ రాములు, ముత్తయ్య, రాజు, బిక్షపతి, లచ్చులు, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు భానుచందు, వేణు, యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో మార్పును కోరుకుంటున్నారు.

# మాల ఉపకులాలు అందరూ కలసి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాటానికి సిద్ధం కావాలి



తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి :- జై భీమ్ జై మాల మాల మేధావులు మాల కవులు మాల న్యాయవాదులు మాల పాత్రికేయులు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు అన్ని రంగాలలో ఉన్న మాల సోదరులు అందరికీ ముఖ్య విజ్ఞప్తి ఏమనగా ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర శాఖ మెదక్ జిల్లా మరియు మాల ఉపకులాలు అందరము కలిసి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాటాలకు సిద్ధం కావాలి లేకుంటే మన అస్తిత్వం కోల్పోతాము మన పిల్లల భావితరాల జీవితాలను మన చేతులారా మనమే నాశనం చేసిన వాళ్ళం అవుతాము ఒక్కసారి ఆలోచన చేయండి అందుచేత మనం రేపు భారత్ బంద్ చేయాలి. ఇందులో భాగంగా రేపు నర్సాపూర్లో ప్రైవేట్ కళాశాలలు స్కూల్స్ అన్ని షాప్స్ బస్సులు స్వచ్ఛందంగా బంద్ చేయాలని నర్సాపూర్ చౌరస్తాలో ధర్నా చేయాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయగలరు ఇట్లు జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా యూత్ ప్రెసిడెట్ దాడిగా నరేష్

# భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంపీడీవో మరియు స్పెషల్ ఆఫీసర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20: కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఎంపీడీవో సంతోష్ కుమార్ మరియు స్పెషల్ ఆఫీసర్ వారితో కలిసి పంచాయతీ సెక్రెటరీ నరేందర్ మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెను ప్రకారం అందించాలని మధ్యాహ్న భోజనంలో అవకతవకలు లేకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ ను కోరారు. విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు డబ్బులు రావడం లేదని ఎంపీడీవో సంతోష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆయన స్థానికంగా స్పందించి మధ్యాహ్న భోజనం డబ్బులు వచ్చే విధంగా చొరవ చూపుతానని ఆయన హామీ ఇచ్చారు. మధ్యాహ్న భోజనం ఎలా వండుతున్నారు. రుచిగా ఉంటుందో లేదో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రుచిగానే వండుతున్నారని మెను ప్రకారం వంట వండుతున్నారని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్స్, మరియు ఎం పిఓ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఏపీవో మధు, ప్రధానోపాధ్యాయులు, లోకేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులెవ్వరు అధైర్య పడొద్దు: ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 20 ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం రైతులెవ్వరు అధైర్య పడద్దని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం క్యాంప్ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అర్హులైన రైతులకు రూపాయలు రెండు లక్షల వరకు రుణమాఫీ తప్పకుండా అవుతుందన్నారు. అయితే 40 శాతం మాత్రమే రుణమాఫీ అయిందని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేయడం సరి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

# రెండు లక్షల రుణమాఫీ కాలేదని రైతులు

-తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట నిరసన: వ్యక్తంచేశారు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20: కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో మంగళవారం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కాలేదని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుటరైతులు నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని రైతుల డిమాండ్ చేశారు. ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. రెండు లక్షల రూపాయలు మాఫీ కానీ రైతులకు వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లిపల్లి మహేందర్ రెడ్డి, పైడి జనార్దన్, ఎడ్ల నర్సింలు, చక్రధర్ గౌడ్, సంకరి విఠల్, గడ్డం ఆంజనేయులు, గడ్డం రాజ్ కుమార్, పయ్యావుల గంగాధర్, పయ్యావుల చంద్రం , లింబాయాల శ్రీనివాస్ రెడ్డి, ఆస మహేష్, అగ్రికల్చర్ ఏవో ప్రజాపతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏవో మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు.





తెలంగాణ కెరటం. మందమర్రి టౌన్, ఆగస్టు 20. మందమర్రి మనో వికాస్ పాఠశాలలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు పండ్లను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకుంటున్నాము. మేము ఆయన దార్శనికత, నాయకత్వాన్ని గుర్తుచేసుకుంటూ మన దేశాన్ని నిర్మించడంలో మన రైతులు పోషించే కీలక పాత్రను కూడా మేము గుర్తించాము. భారతదేశ అభివృద్ధిలో వ్యవసాయ రైతుల ప్రాముఖ్యతను రాజీవ్ గాంధీ అర్థం చేసుకున్నారు. అతను ఉత్పత్తిని పెంచడానికి వారి జీవనోపాధిని మెరుగుపరచడానికి జాతీయ వ్యవసాయ విధానం, రైతులకు మద్దతు ఇచ్చే విధానాలను అమలు చేశాడు. ఆయన వారసత్వాన్ని మనం గౌరవిస్తూనే మన రైతుల సంక్షేమానికి పునరంకితం అవుదాం. మార్కెట్లు, సాంకేతికత క్రెడిట్‌లకు మెరుగైన ప్రాప్యతతో మరింత స్థిరమైన, లాభదాయకమైన వ్యవసాయ రంగాన్ని సృష్టించే దిశగా మనం పని చేయాలి. రాజీవ్‌గాంధీ ఊహించిన విధంగా వ్యవసాయంలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా మార్చేందుకు కృషి చేద్దాం. మన దేశానికి ఉజ్వల భవిష్యత్తును నిర్మించేందుకు మనకు మన రైతులకు భావి తరాలకు మనం రుణపడి ఉంటాము అని ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఆశయాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బేల వేణుగోపాలరావు, నాయకుడు ఎండీ. సజ్జు, యువ నాయకుడు ఓరగంటి సురేందర్, శ్రీరామోజు సాయి తేజ, శ్రీను, మోహన్, ప్రకాష్, రాజు తదితలు పాల్గొనడం జరిగింది.

# చిన్న వాగు దగ్గర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన మాగనూరు పోలీసులు.



తెలంగాణ కెరటం మాగనూరు మండల ప్రతినిధి. భారీగా కురుస్తున్న వర్షాలకు మాగనూరు, వర్క్యూరు మధ్య గల రహదారిపై వర్క్యూరు చిన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున మాగనూరు పోలీసులు రెండు ఊర్ల మధ్య ప్రజలెవరూ అటు ఇటు వెళ్లకుండా ముళ్లకంచే అడ్డంగా వేసి రైతులు, వాహన దారులు ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహిస్తున్నరు. ప్రజలందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. బందోబస్తు ఏర్పాటులో మాగనూరు పోలీసులు హెడ్ కానిస్టేబుల్ ఉమేష్ గౌడ్, కానిస్టేబుల్ నరసింహులు. ఉన్నారు

# ఖేడ్ లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 20 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ అభివృద్ధిలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్లోల సుధాకర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ద్వారం శంకర్, రామకృష్ణ, సాజిత్ ముంతాజ్, నరసింహారెడ్డి, పండరి రెడ్డి, బ్రహ్మం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# రాబోయే 5 రోజుల పాటు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

-ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటినీ పక్కద్బందీ గా నిర్వహించాలి.
-పెండింగ్ ధరణి దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలి.
-నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై జిల్లాస్థాయిలో వర్క్ షాప్ నిర్వహణ.





తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 20: ఎల్.ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి , ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతరఉన్నతాధికారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్.ఓ.ఆర్. చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి ఈ విడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. సిబ్బంది కొరత ఉన్నచోట అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన అదనపు సిబ్బందిని నియమించుకొని పనులు పూర్తిచేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్య షిప్ టించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ల వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సూచించారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రుటిని పూర్తి చేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదరు కారణాలు తెలియజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీని పై జిల్లా లలో ఆగస్టు 23, 24వ తేదీలలో వర్క్ షాప్ నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి అందజేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, మున్సిపల్ కమిషనర్, జానకిరామ్ సాగర్, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ కాజా మొహినిద్దీన్, ఈ ఈ పిఆర్ నరసింహులు, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత కలెక్టరేట్ ధరణి సెక్షన్స్ సూపరిండెంట్ , కలెక్టరేట్ ఏవో యూనస్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్ పైర్ మనక్ నామినేషన్లను వేగవంతం చేయాలి.

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
-అన్ని యాజమాన్యాల లో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చు.
-జిల్లా విద్యాధికారి, రాధాకృష్ణ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి కలెక్టర్ కలెక్టరేట్లో ఇన్స్పైర్ మనక్ గోడపత్రికను ఆవిష్కరణ.
-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిది ఆగస్టు 20: ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల నుండి ఐదు నామినేషన్లను ఆన్లైన్లో సెప్టెంబర్ 15వ తేదీ లోపు అప్లోడ్ చేయాలని ఆ దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి ఇన్స్పైర్ మనక్ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అర్హత గల అన్ని పాఠశాలల నుండి విద్యార్థుల నామినేషన్లను అప్లోడ్ చేసి జిల్లా నుండి ఎక్కువమంది ఎంపిక అయ్యేటట్లు కృషి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే విధానం... పాఠశాల స్థాయిలో ఐడియా కాంపిటీషన్ నిర్వహించి ఉత్తమమైన ఐదు ఆలోచనలను ఎంపిక చేసి ప్రతి పాఠశాల నుండి ఐదు నామినేషన్లను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. విద్యార్థి పూర్తి వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఆధార్ నెంబర్, విద్యార్థి ఫోటో ప్రాజెక్టు రైట్ అప్ ను అప్లోడ్ చేయాలన్నారు. తదుపరి నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ శాస్త్రవేత్తలు వీటిని పరిశీలించి అర్హత కలిగిన ప్రాజెక్టులకు 10000/-(పది వేల రూపాయలు) సంబంధిత విద్యార్థి బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారని చెప్పారు. వీటిని ఉపయోగించి ప్రాజెక్టు రూపొందించి జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొనాలని అన్నారు.

# సంస్కరణలకు అధ్యుడు రాజీవ్ గాంధీ

-జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 20: మాజీప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి కాంగ్రెస్ పార్టీతోనే స్వేచ్ఛ, సుభిక్ష పరిపాలన వస్తోందని పేర్కొన్నారు. దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి,

**-పెండింగ్ ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తు లను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి,**
**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 20): రానున్న అయిదు రోజులు జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్రం లో భారీ వర్షాలు,ఎల్ ఆర్ ఎస్,ధరణి లో మార్పులు నూతన డ్రాఫ్ట్ ధరణి చట్టం పై ప్రజాభిప్రాయ సేకరణపై జిల్లా కలెక్టర్లతో, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీ.ఎస్. శాంతి కుమారి, వీడియో కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహించారు.నాగర్ కర్నూల్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు కే. సీతారామారావు, దేవ సహాయం, ఆయా శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వంటివి వాటిల్లకుండా చూడాలని సాధారణ జన జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వర్షపు జలాలు రహదారుల పై నుండి ప్రవహించే సమయాలలో లెవెల్ వంతెనలు, కాజ్ వేలు, ఇతర సమస్యాత్మక ప్రాంతాల మీదుగా రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా వాహనాలను దారి మళ్లించాలని సూచించారు. వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు నీట మునగడం, విద్యుత్ తీగలు తెగిపోవడం, కరెంటు స్తంభాలు కూలితే వాటి పునరుద్ధరణ పనులను తక్షణమే జరిపించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా సాధారణ స్థాయిలోనే ఉందని అన్నారు. అయినప్పటికీ వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా రానున్న ఐదు రోజులలో భారీ వర్షాలు కురిస్తే, వర్ష ప్రభావిత ప్రాంతాల నుండి ఏదైనా సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిబ్బందిని సమాయత్తపర్చాలని అధికారులకు హితవు పలికారు.మున్సిపాలిటీలు పంచాయతీ రాజ్, విద్యుత్ అధికారులు సమన్వయంతో పని చేసి వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులు ను కోరారు. ఎల్.ఆర్.ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వాటిని రెగ్యులరైజ్ చేసే విధంగా యాప్ ను డౌన్లోడ్ చేసుకొని క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, డి.పి.ఒ, లను ఆదేశించారు., ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి జిల్లా స్థాయిలోనూ మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారితో వర్క్ షాప్ నిర్వహించి, వారి నుండి సేకరించిన అభిప్రాయాలను క్రోఢీకరించి ప్రభుత్వానికి పంపించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ అధికారులను ఆదేశించారు. ధరణి, ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చొరవ చూపాలని, వారం రోజుల్లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ, ,ఎల్ఆర్ఎస్ లకు సంబంధించి ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ సూచించారు. ధరణి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, మ్యూటేషన్ వంటివి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కొత్త రెవెన్యూ, యాక్ట్ జిల్లాలోని మేధావులు రెవెన్యూ పరమైన ప్రముఖులతో ఈనెల 23వ తేదీన సమావేశం నిర్వహించాలని అదనపు కలెక్టర్ కు సూచించారు.

# బదిలిపై వెల్లుచున్న ఏఈఓ వినోద్ కు నూతన గా బదిలిపై వచ్చినా ఏఈఓ బి సందీప్ లకు ఘనసన్మానం



తెలంగాణ కెరటం 20 ఆగష్టు దర్మపురి నియ్జొజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గొడిశెలపేట్ క్లస్టర్ ఏఈఓ వినోద్ క్లస్టర్ పరిదిలో ఏడునర సంవత్సరాలు రైతులకు సేవలందించి రైతుల మన్ననలను పొంది మంచి ఏఈఓ గా పేరు సంపాదించుకున్న ఏఈఓ అయ్యోరి వినోద్ బదిలి పై వెల్లుచుండగా అదె ప్లేస్ లో నూతనంగా వచ్చినా ఏఈఓ సందీప్ లను స్తానిక క్లస్టర్ రైతులు స్తానిక తాజ మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి మాజీ సర్పంచ్ గోపు పోచయ్య చెన్న రాజయ్య బాస్కర్ రాజేందర్ రెడ్డి లా తోపాటు క్లసర్ పరిది నాయకులు రైతులు ఘనంగా శ్యాలువాలతో సన్మానించి మెమ్నెంటో బహుకరించారు ఈ సందర్బంగా ఏఈఓ అయ్యోరి రాజేష్ క్లసర్ రైతులకు అందించినా సేవలను గుర్తు చేసుకుంటు పొగిడారు బదిలి స్తానంలో కూడ ఇలా గె మంచి పేరు సంపాదించుకోవాలని కోరారు అంనంతరం వినోద్ మాట్లాడుతు ఏడునర నంవత్సరాలలో క్లస్టర్ వరిదిలో మీకు సేవలందించినందుకు చాలా తృప్తిగా ఉన్నదని ఉద్యోగి అన్నక బదిలి తప్పదని మీ అందరి దీవనలు భగవంతుని దీవనలతో ఉద్యోగిగా సేవలందించి తన కర్తవ్యం నెరవేర్చుతామని పేర్కోన్నారు

ఈ కార్యక్రమంలో క్లస్టర్ పరిది తాజ మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసిలు రైతులు వార్డు సభ్యులు నాయకులు అందరు పాల్గోన్నారు

# ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా గిరిజనల అభివృద్ధి.

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 20): కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (జన్ మన్) పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం సాయంత్రం దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి జన్ మన్ పథకం అమలు, రెండోవ విడత ప్రారంభంపై జిల్లాల కలెక్టర్లు అధికారులతో కేంద్ర గిరిజన వ్యవహారాల డైరెక్టర్ వైభవ్ గోయల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.అందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని 88 గిరిజన ఆవాస ప్రాంతాల్లో 1000 ఇండ్ల నిర్మాణానికి, 22 గిరిజన గూడాలకు రోడ్డు నిర్మాణం, 27 హేబిటేషన్లకు త్రాగునీటి సదుపాయం, 32 చెంచు గుడాలకు హెల్త్ సబ్ సెంటర్లు, 16 మొబైల్ యూనిట్లు, 16 ప్రాథమిక పాఠశాలలు, 9 అంగన్వాడి కేంద్రాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు ఆమోదానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపడం జరిగిందని కలెక్టర్ వివరించారు.జిల్లాలోని 8 మండలాల్లోని 88 హ్యాబిటేషన్లలో 8772 గిరిజన కుటుంబాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆధార్ కార్డులు లెని 1225 మందికి అందులో 859 కొత్త ఎన్‌రోల్‌మెంట్ జరిగిందని, అయితే 415 ఆధార్ కార్డులు రూపొందించబడ్డాయని మరియు 385 తిరస్కరించబడ్డాయని మరియు 58 ప్రాసెస్‌లో ఉన్నాయని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డులు, లక్షల విలువ గల ఉచిత వైద్య సదుపాయం కొరకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను గిరిజనఆదివాసీలకు అందించడంతో పాటు అవసరమైన ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని 88 ఆవాసాలలో సురక్షితమైన గృహనిర్మాణం, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, మెరుగైన విద్య, ఆరోగ్యం- పోషకాహారం, విద్యుత్, రహదారులు, టెలికాం కనెక్టివిటీ వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన గిరిజన పివిటిజి కుటుంబాలు సామాజిక-ఆర్థిక పరిస్థితులనుమెరుగుపరచడం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులకు అందేలా పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, డీఈఓ గోవిందరాజులు, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ జి, జిల్లా ఇమినైజేషన్ అధికారి రవి నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీను నాయక్ మృతదేహాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 20): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండలం ఈగలపెంట పోలీస్ స్టేషన్లో శ్రీను నాయక్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం సాయంత్రం వీధులు పూర్తి చేసుకుని అచ్చంపేట పట్టణానికి తిరిగి వస్తూ పట్టణ సమీపంలో శ్యామ్స్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ మంగళవారం వారి స్వగ్రామానికి వెళ్లి శ్రీను నాయక్ మృతదేహాన్ని కి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జరిగిన సంఘటన గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. శ్రీను నాయక్ మృతదేహాన్ని సందర్శించిన వారిలో అచ్చంపేట డిఎస్పి సీఐ ఎస్ఐ తదితర కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 20: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో దివంగత నేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా స్థానిక మెదక్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. రాజీవ్ గాంధీ కృషి వల్లనే నేడు కాంగ్రెస్ పార్టీ దేశంలో పటిష్టంగా ఏర్పడిందని తెలిపారు. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి భారతదేశ అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, రామ్ చందర్ గౌడ్, విప్లవ్ కుమార్, దాకిస్వామి, బైరం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాగనూరు శివారులో భారీగా ఇసుక డంపు స్వాధీనం: ఎస్సై అశోక్ బాబు.



తెలంగాణ కెరటం మాగనూరు ప్రతినిధి. మాగనూరు మండల శివారులో మక్తల్ కు చెందిన సిఎన్ మూర్తి అనే వ్యక్తికి చెందిన సుమారు 20 టిప్పర్ల వరకు ఇసుక డంపుల పై టాస్క్ ఫోర్స్, మాగనూరు పోలీసులు దాడులు నిర్వహించి ఇసుక డంపులను స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారి ఆర్ ఐ శ్రీశైలానికి అప్పగించడం జరిగిందని ఎస్ఐ అశోక్ బాబు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశుభ్రం గా ఉంచడమే నా లక్ష్యం



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా 20 ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 300కు పైగా ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల శుభ్రం చేస్తున్నామనీ అన్నారు సమాజంలో బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధికి పాటుపడాలని తన వంతు సహాయం చేసి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని పిలుపునిచ్చారు

ఇట్టి కార్యక్రమంలో వారితోపాటు బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి మర్పల్లి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి జిల్లా నాయకులు కే పీ రాజు జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ మండల జనరల్ సెక్రెటరీ సిరిపురం ఎర్రోళ్ల లక్ష్మణ్ శ్రీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రమేష్ లక్కీ రామ్ ఎంఈఓ విద్యాసాగర్ మర్పల్లి జెడ్ పి హెచ్ ఎస్ కే అంజలయ్య పండరి ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులుబిజెపి నాయకుల కార్యకర్తలు కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఇన్చార్జి రాములు ముదిరాజ్ మర్పల్లి కోఆర్డి

# ఎల్ఈడి మరియు ట్యూబ్లైట్ల తయారీపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 20): జిల్లా విద్యా శాఖ, నాగర్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఎల్ఈడీ ట్యూబు లైట్ ల తయారిపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం జిల్లా కేంద్రంలో వున్న నేషనల్ హై స్కూల్ లో నిర్వహించారు. పర్యావరణ అటవీ & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, జి ఓ 1. న్యూఢిల్లీ వారు పాఠశాల విద్యార్థుల కోసం సస్టైనబుల్ లైఫ్ స్టైల్ గూర్చి తెలపాలని ఉద్దేశ్యం తో పర్యావరణ క్షీణతను (సహజ వనరుల వినియోగం, సి ఓ టు ఉద్గారాలు, వ్యర్థాలు మరియు కాలుష్యం) తగ్గించే జీవన మార్గాలు, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి మరియు అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలకు తోడ్పాటునిచ్చే మార్గాలను విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపింది. దీనికనుగుణంగా తెలంగాణ రాష్ట్ర గ్రీన్ కోర్ వారి ఆదేశానుసారం, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నేషనల్ హై స్కూల్ లో తేదీ. 20.08.2024న, ఉదయం 9.30 గంటలకు ప్రతి ఎన్జిసి ఎకో క్లబ్ పాఠశాల నుండి 50 పాఠశాలల నుండి పాఠశాల నుండి 2 మంది విద్యార్థులతో మొత్తం 100 మంది విద్యార్థులకు (8వ & 9వ తరగతి విద్యార్థులు) ఒక రోజు ఎల్ఈడీ ట్యూబ్ లైట్ తయారీ వర్క్‌షాప్ నిర్వహించ డం జరిగింది అని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గోవింద రాజు గారు తెలిపారు. ఇక్కడ విద్యార్థులు తాము స్వంత ఎల్ ఈ డి మరియు ట్యూబ్ లైట్‌లను (సుమారు 2 అడుగులు) సిద్ధం చేసి ఇంటికి తీసుకెళ్ళేలా నేర్పిస్తామన్నారు. కంపోస్ట్ పిట్ విధానాలపై ఒక సెషన్ కూడా నిర్వహించబడుతుందని తెలిపారు. 50 పాఠశాలల నుండి మొత్తం100మంది విద్యార్థులు విద్యార్థులకు (ప్రతి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులకు) మరియు గైడ్ టీచర్ తో ఈ కార్యక్రమానికి రావడం జరిగింది. వచ్చిన విద్యార్థులకు ఎల్ఈడి మరియు బిఈ సిడి తయారీకి సంబంధించిన అవగాహన కల్పించడం. పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, స్టేట్ ఎన్జిసి సి ఓ కోఆర్డినేటర్ రాజశేఖర్, నేషనల్ హై స్కూల్ హెడ్ మాస్టర్ రవి. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి ర్రేవంత్ రెడ్డినివాసంలో.కలిసిన ఎమ్మెల్యేప్రకాష్ గౌడ్

తెలంగాణ కెరటం రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రతి నిధి ఆగష్టు 20 నన్న సత్యనారాయణ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పలుఅభివృద్ధి పనుల ను పూర్తి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి విన తిపత్రంఅందించారు. ఈరోజు ఉదయం హైద్రాబాద్‌లోని నివాసంలో ముఖ్య మంత్రిని ఆయన కలిసి వినతి పత్రం అందించడంతో పాటు పలు సమస్యలను విన్నవించారు తన నియోజకవర్గం లో గల 5 డివిజనులు,ఒక కార్పొరేషన్,3 మున్సిపాలిటీలు మరియు ఒక మండలంఉన్నాయని వారికి వివరించారు. శంషాబాద్ మండలంకు అధిక నిధులు కేటాయించలని కోరారు, శంషాబాద్ మండలం 111 GO కారణంగా నిధుల లేమితో అభివృద్ధి కుంటుపడిదని ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు గండిపేట్ మండలంలో జూనియర్ కాలేజీ లేని కారణంగా విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు వెళ్లి ఫీజులు కట్టలేకపోతున్నారని గండిపేట మండలానికి ఒక జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని కోరారు.. ,



# రైతును రాజును చెయ్యడం కాంగ్రెస్ కే సాధ్యం...

**-చెరువులు, కాలువల పునరుద్ధరణతో తీరనున్న వరద కష్టాలు, విపత్తులు..**
**-పెరగనున్న మత్స్య సంపద..**
**-పటాన్ చెరు మెట్రోతో తీరనున్న రవాణా కష్టాలు..**
**-ప్రజలకు మంచి చేస్తున్న సీఎం రేవంత్ కు రుణపడి ఉంటాం.. నీలం మధు ముదిరాజ్..**
**-ముఖ్యమంత్రి రేవంత్ ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం..**



తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి:- రైతును రాజును చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణలో రైతాంగానికి 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు, విపత్తుల నివారణకు హైడ్రా ఏర్పాటు, పటాన్ చెరు వరకు మెట్రో రైల్ నిర్మాణానికి నిధులు కేటాయించిన సందర్భంగా నీలం మధు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పూల బోకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న రైతు రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు సంక్షేమానికి పాటుపడుతూ రైతును అప్పుల ఊబి నుంచి బయటపడేస్తూ రైతుల కళ్ళలో ఆనందం చూడడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నాడని కొనియాడారు. ఒకే విడతలు రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం చరిత్రలో మొదటి సారన్నారు. రైతు రుణమాఫీతో ఒక ఘట్టం పూర్తయిందని రానున్న రోజుల్లో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామని స్పష్టంచేశారు. రైతుల కోసం పనిచేస్తున్న రైతు పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకృతి పరిరక్షణ, విపత్తులను ఎదుర్కోవడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన 'హైడ్రా' పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. మహానగరంలో కబ్జాలకు గురైన చెరువులు వరద కాలువలు పునరుద్ధరణతో మహానగరంలో మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. హైడ్రాకు స్వయం ప్రతిపత్తి కల్పించి ప్రకృతి పరిరక్షణకు ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తు తరాలకు సోపానాలుగా అభిప్రాయపడ్డారు. హైడ్రాతో చెరువులను పునరుద్ధరిస్తే చెరువుల్లో మత్స్య సంపద పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా పటాన్ చెరు వరకు నిర్మించదలచిన మెట్రో నిర్మాణానికి బడ్జెట్ లో నిధులు కేటాయించడం పట్ల నీలం మధు ఆనందం వ్యక్తం చేశారు. పటాన్ చెరు వరకు మెట్రో పొడిగింపుతో ఈ ప్రాంతంలో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులతో పాటు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుందన్నారు. పటాన్ చెరు మెట్రో కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజలంతా రుణపడి ఉంటారని తెలిపారు.

# మంచి వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**-వీరభద్ర స్వామిని వేడుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్, ఆగస్టు20 (తెలంగాణ కెరటం ప్రతినిధి) రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి, ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో, రైతులు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని వీరభద్ర స్వామిని వేడుకుంటున్నానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ రుద్ర హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.

# తలనీలాలపై ఇంకా వీడని సంధిగ్ధం

**–కూరగాయలు కిలో 524/- ఖరారు**

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 20: కొమురవెల్లి మల్లన్న జాతర తలనీలాల వేలం పాట ఇంకా సందిగ్ధంలోనే ఉండగా అన్ని రకాల కూరగాయల వేలం కిలో ఒక్కంటికి 524/- చొప్పున ఎక్కువగా టెండర్ వేసిన అయినపూర్ గ్రామానికి చెందిన గోపాల్ హక్కులను పొందారు. తలనీలాల టెండర్ విషయంలో ఇప్పటివరకు నాలుగు సార్లు టెండర్ నిర్వహించిన సరైన పాట రాకపోవడంతో మంగళవారం హైదరాబాద్ కమీషనర్ కార్యాలయంలో టెండర్ ఆరుగురు పాల్గొనగా రుద్ర ఎంటర్ప్రైజెస్ వారు 61,20,000/- లకు హెచ్చుగా పాట పాడగా కమీషనర్ కు ప్రతిపాదనలు పంపంగా వారి ఆదేశాలు వచ్చిన వెంటనే హెచ్చుగా పాడిన వారికి ఖరారు చేయడం జరుగుతుంది. అయితే గత సంవత్సరం 86లక్షలు రాగా ఈసారి ఆదాయం తగ్గిందని తిరిగి వేలం పాట నిర్వహిస్తారా లేక హెచ్చుగా పాడిన వారికి హక్కులు కల్పిస్తారా అనేది కమీషనర్ ఇచ్చే ఆదేశాలపై ఆధారపడి ఉంటుంది.

# రాష్ట్ర ప్రభుత్వంపై రైతుల స్పందన చూసి తట్టుకోలేకపోతున్న బీఆర్ఎస్

**–జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 20: ఏక కాలంలో రైతు రుణ మాఫి చేసిన సందర్భంగా చేర్యాల పట్టణంలో మంగళవారం చేపట్టిన రైతు ఎడ్లబండ్లు, ట్రాక్టర్, బైక్ ల ర్యాలీకి భారీ స్పందన లభించింది. పెద్ద ఎత్తున రైతులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీ గాంధీ సెంటర్ నుండి మార్కెట్ యార్డ్ వరకు సాగింది. ర్యాలీలో జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఇది చేతల ప్రభుత్వం అని దానిని సిఎం రేవంత్ రెడ్డి నిరూపించారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. రైతుల స్పందన చూసి తట్టుకోలేక ప్రతిపక్ష బీఆర్ఎస్ కు మింగుడు పడటం లేదని అన్నారు. రానున్న రోజులు రైతుల వేనని గతంలో తాను రైతులకు భూములు అమ్ముకోవద్దని చెప్పానని అన్నారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలు తెచ్చింది నేనేనని నాడు ఇక్కడి నుండి నీటిని తరలించకుండా పోరాటం చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్వేత, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, మంచాల చిరంజీవులు, పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



దుబ్బాక:ఆగస్టు20,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి , భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, పోతారెడ్డిపేట తాజా మాజీ ఎంపిటీసీ మంద చంద్రసాగర్, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె అనిల్,అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు కూతురి చందు,భూంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, బేగంపేట గ్రామ అధ్యక్షుడు ఉద్ధమారి సతీష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్తె వెంకటేశం, షేర్ పల్లి స్వామి, ఉద్ధమారి నవీన్, పుల్లని ఎల్లయ్య, పొట్టేల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లచ్చపేటలో ఘనంగా రాజ రాజేశ్వర స్వామి రథోత్సవం



దుబ్బాక:ఆగస్టు20,(తెలంగాణ కెరటం) దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేటలో శ్రీ రాజ రాజేశ్వర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసం రాఖీ పున్నమి మరుసటి రోజున స్వామివారి రథోత్సవం ఘనంగా సాగుతుంది. అతి పురాతనమైన శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి ఆలయానికి ఇప్పుడిప్పుడే మరమ్మత్తులు కూడా చేస్తున్నారు. ఆలయంలో ప్రతి శ్రావణ మాసంలో సోమవారం రోజున విశేష అభిషేకాలు, అన్నపూజలు, ప్రదోషకాలంలో ఆకుల పూజలు, కార్తీక మాసంలో దీపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది సోమవారం రక్షా బంధన్ మరుసటి రోజైన మంగళ వారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధాన వీధుల్లో స్వామివారి ఉత్సవ మూర్తుల ఊరేగింపు సందర్భంగా తమ ఇళ్ల వద్దకే వచ్చిన ఆదిదేవుడైన పార్వతీ పరమేశ్వరులకు మహిళలు మంగళహారతులు ఇచ్చి, తమ మొక్కులు తీర్చుకున్నారు. మార్గ మధ్యంలో భక్తులు దండకాలు, భజనలతో రథోత్సవం ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బంగారయ్య, శ్రీజ శ్రీకాంత్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్ పరేడ్ నిర్వహించిన ఇన్స్పెక్టర్

**–ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్లి**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా ట్రాఫిక్ పోలీసులకు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఏ విధంగా విధులు నిర్వహించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్ పెరేడ్లి ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రధాన కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఎలా చూపించాలి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఎలా వాహనాలు పంపించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్స్ పెరేడ్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సిబ్బందికి ఐదు రోజులపాటు ట్రాఫిక్ సిగ్నల్స్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ అయిన వెంటనే కమ్యూనికేషన్ సెట్ ద్వారా ట్రాఫిక్ విధుల్లో ఉండే సిబ్బందికి మరియు అధికారులకు తెలియపరచాలని సూచించారు. పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ ను త్వరలో పునరుద్ధరిస్తామని తెలిపారు. వాహనదారులు కూడా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు.

# నాన్నా.. మీ బోధనలే నాకు స్ఫూర్తి : రాహుల్ గాంధీ

నేడు భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్గాంధీ జయంతి సందర్భంగా రాహుల్ గాంధీ మంగళవారం ఢిల్లీలోని వీర భూమిని సందర్శించి తన తండ్రికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా రాహుల్ తన తండ్రి జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుంటూ సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్టు చేశారు. 'కరుణామయ వ్యక్తిత్వం, సహృదయానికి, సద్భావనకు ప్రతిరూపం.. పప్పా (నాన్నా), మీ బోధనలే నాకు స్ఫూర్తి' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి చెక్కు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, ఆగస్టు 20 (తెలంగాణ కెరటం ప్రతినిధి) హుస్నాబాద్ పట్టణానికి చెందిన మృతుడు సయ్యద్ సాధిక్ కుటుంబానికి రూ.5 లక్షలు చెక్కును రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు. మంగళవారం విద్యుత్ షాక్ తో మృతి చెందిన సయ్యద్ సాధిక్ కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించి ఓదార్చారు. ఈసందర్భంగా విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ. 5 లక్షల చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ హుస్నాబాద్ ఏడీఈ శ్రీనివాస్, ఏఈ శశిధర్ రెడ్డి తోపాటు హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న తోపాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తిమ్మానగర్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 20 కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మా నగర్ గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో మంగళవారం నాడు రైతుల కోసం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించినట్లు తిమ్మానగర్ ఏ ఈ ఓ ప్రదీప్ రెడ్డి తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంటలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ పై ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు వ్యవసాయ కమిషనర్ రుణమాఫీ పై ఫిర్యాదుల సేకరణ గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిచ్కుంద వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ ప్రసన్న మరియు నూతనంగా మండల వ్యవసాయ అధికారిగా నియమించబడిన మండల వ్యవసాయ అధికారిని కమల , మరియు రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వలిగొండలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి ఆగస్టు 20 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేసిన బడుగు బలహీన వర్గాల వారికి ఆశాజ్యోతి అని కాంగ్రెస్ పార్టీ పేదలకు భూములు పంచిందని రాజీవ్ గాంధీ విద్యుత్ రంగం కంప్యూటర్ రంగం అభివృద్ధిలోకి వచ్చిందని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కంకల కిష్టయ్య తుమ్మల యుగంధర్ రెడ్డి చిలుకూరి సత్తిరెడ్డి బాబు ఉపేందర్ బోస్ ఈతప రాములు బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న మాజీ ఎంపిటీసీ కుందారపు యశోద కొమురయ్య ఎమ్మె లక్ష్మయ్య ఎమ్మెలింగస్వామి బత్తిని నాగేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేటి భారత్ బంద్ ను విజయవంతం చేయండి




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 20 : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో మాల మాల ఉపకులాల ఆధ్వర్యంలో మంగళవారం రోజు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో బి ఎస్ పి కార్యకర్తలు మాల ఉపకులాల అధ్యక్షులు మచ్చర్ల ప్రభాకర్, కోమన్ పల్లి రాజన్న, మూగ ప్రభాకర్ మాట్లాడుతూ మొన్న ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఏడు జడ్జిల ధర్మాసనం ఇచ్చినటువంటి తీర్పును పునసమీక్షించుకోవాలని రాజ్యాంగంలో ఆర్టికల్ 341 చెప్పినట్టు జాతులను ఏకం చేయాలి గాని విడగొట్టరాదని చెప్పిన ఆర్టికల్ 341 కు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని వక్తలు కోరడం జరిగింది అదేవిధంగా ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లపై క్రీమ్ లేయర్ పద్ధతి రుద్దుతూ ఏదైతే కేంద్ర ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని ఇది సమంజసం కాదని దీనిని మానుకోవాలని చెప్పారు. ఇట్టి తీర్పు పై నిరసనగా ఈరోజు జరగబోయే భారత్ బంద్ లో విద్యాసంస్థలు వ్యాపార సముదాయాలు బందును పాటిస్తూ అందరూ సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి మహారాష్ట్ర కార్యదర్శి నాగ్ సెన్ మాల, టీచర్ భోజన్న మనోహరాబాద్ గంగన్న ,ఐలాపురం మోహన్, డి ఎస్ రవి, బ్యాగరి జీవన్,లింగన్న తదితరులు పాల్గొన్నారు

# "దేవక్క పేటలో " మరుగుదొడ్ల "బిల్లులను "కాజేసిన తాజా మాజీ ప్రతినిధులు

**–కాంగ్రెస్ నాయకుల చొరవతో వెలుగు చూసిన అక్రమాలు**



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 20 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని దేవక్క పేట గ్రామంలో మరుగుదొడ్లను నిర్మించుకున్న 13 మంది లబ్ధిదారుల బిల్లులను అదే గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ జే. సునీతలు కలిసి 13 ,మంది మరుగుదొడ్ల నిర్మాణ లబ్ధిదారుల నిధులు ఒక లక్ష అరవై వేల రూపాయలను డ్రా చేసుకొని సొంత ఖర్చులకు వాడుకొని, లబ్ధిదారులకు మోసం చేశారని ఈ సంఘటన కాంగ్రెస్ నాయకుల ద్వారా వెలుగులోకి వచ్చింది. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు తరచూ మండల కేంద్రానికి వెళ్లి దేవక్క పేట గ్రామంలో 13 మంది లబ్ధిదారులం మరుగుదొడ్లను నిర్మించుకోవడం జరిగిందని, ఇప్పటివరకు బిల్లులు అందించడం లేదని, ఈ విషయమై గతంలో సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ జె. సునీతలను తాము నిర్మించుకున్న మరుగుదొడ్ల నిధులు ఇప్పించాలని ఎన్నోసార్లు విన్నవించామని, ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే అందిస్తామని చెబుతూ కాలం గడిపారని, సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత కూడా అడిగితే ఇదే విషయం చెబుతున్నారని, దీంతో భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ కు తాము విన్నవించగా, మరుగుదొడ్ల నిధులు ఎప్పుడో మంజూరయ్యాయని మరుగుదొడ్ల లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న మరుగుదొడ్ల నిర్మాణం లబ్ధిదారులు స్థానిక గ్రామ, మండల, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలును, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి, కాంగ్రెస్ గ్రామ నాయకులు నరసయ్య, కార్యదర్శి శ్రావణ్, బానోతు రవి, అజయ్, మోహన్, వడ్ల శంకర్, దశరథ్, లక్ష్మణ్ , కమిటీ సభ్యులు లబ్ధిదారులతో కలిసి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి, భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ కు మరుగుదొడ్ల లబ్ధిదారులు నిధులు మంజూరు అయినప్పటికీ వాటిని వాడుకున్న ప్రజాప్రతినిధులపై ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు, దేవక్కపేట గ్రామానికి ఎం.పీ. ఓ. జావేద్ వెళ్లి, మరుగుదొడ్ల నిర్మాణ లబ్ధిదారులతోపాటు, సర్పంచ్, ఉప సర్పంచ్ లతో, గ్రామస్తుల సమక్షంలో ఎం.పీ. ఓ. జావేద్ సైతం సమావేశం నిర్వహించి, మరుగుదొడ్ల నిధులను వాడుకున్న సర్పంచ్, ఉప సర్పంచ్, మూడు రోజుల్లోపు తిరిగి లబ్ధిదారులకు చెల్లించాలని, లేనియెడల శాఖ పరమైన అవినీతికి పాల్పడ్డ తాజా మాజీ ప్రజా ప్రతినిధుల పై చర్యలు చేపడతామని తాజా మాజీ ప్రజాప్రతినిధులకు, ఎం.పీ. ఓ.జావిద్ హెచ్చరించారు. ఒక్క గ్రామంలోనే 13 మంది మరుగుదొడ్ల నిర్మాణం లబ్ధిదారుల డబ్బులు వాడుకొని, లబ్ధిదారులకు అందించకుండా, తాజామాజీ ప్రజాప్రతినిధులు మరుగుదొడ్ల నిర్మాణాలకు మోసం చేస్తూ కాలం గడపడం పట్ల, మండలంలోని ఇతర గ్రామాలలో మరుగుదొడ్ల లబ్ధిదారుల నిధుల పంపిణీ జరిగిందా లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఏది ఏమైనా భీంగల్ మండలంలోని ఆయా గ్రామాల లో మరుగుదొడ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు బిల్లులు అందాయ లేదా అనే విషయంపై అధికారులు గ్రామాలను సందర్శించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని మండల వాసులు కోరుతున్నారు.

# రుణమాఫీ కాలేదని బ్యాంకు కు తాళం వేసి నిరసన తెలిపిన రైతులు





తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 20 : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రెండు లక్షల ఋణ మాఫీ పథకం కొంతమందికి సంతోషాన్ని పంచితే, మరికొంత మందికి నిరాశను మిగిల్చింది. రుణమాఫీ కోసం రోజు బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్న తమ సమస్యను పట్టించుకునే వారు లేరని ఆవేదన చెందిన రైతులు కోపోద్రిక్తులై, బ్యాంకు అధికారులను బయటికి పంపించి బ్యాంకుకు తాళం వేసిన సంఘటన మండలంలోని తోటపెల్లి గ్రామంలో మంగళవారం రోజున జరిగింది. వివరాల్లోకి వెళితే తోటపెల్లి ఇండియన్ బ్యాంక్ కు చెందిన సుమారు 800 మంది రైతులకు మాఫీ వర్తించక పోవడంతో, బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలా జరిగిందని బ్యాంక్ కు తాళం వేసి, నిరసన తెలిపారు. విషయం తెలిసిన సిద్దిపేట జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ బ్యాంకు వద్ద ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి, 800 మంది రైతుల జాబితా ను పంపడం జరిగిందని, ప్రభుత్వం చేపట్టే స్పెషల్ డ్రైవ్ లో రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటపెల్లి, దేవక్కపల్లి, బేగంపేట, లక్ష్మీపూర్, వీరాపూర్, గాగిల్లాపూర్ దాచారం తదితర గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు

## నిరుపేద యువతి వివాహం కొరకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసిన -ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రజెంట్ ఆగస్టు 20 : నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని ఎల్కటూర్ గ్రామానికి చెందిన అతి నిరుపేద కుటుంబానికి చెందిన భాగ్యలక్ష్మి కూతురు వివాహం నిశ్చయమైంది. తల్లి భాగ్యలక్ష్మి తన కూతురు వివాహం నిశ్చయమైనప్పటికీ, వివాహం జరిపించేందుకు నానా తంటాలు పడుతూ ఎందరినో అప్పు అడుగుతున్నప్పటికీ, అప్పు దొరకడం లేదు, ఈ విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, వెంటనే స్పందించి ఎల్కటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోం రవి, సోం రాజేందర్,సతీష్, శ్రీనివాస్, రంజిత్, కిట్టయ్య ,సురేష్ ,సలీం, రాజ్ మహమ్మద్ మైపాల్, సుమన్, ద్వారా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి లక్ష రూపాయలు కాంగ్రెస్ నాయకులకు అందించి, కాంగ్రెస్ నాయకుల ద్వారా వివాహం నిశ్చయమైన వెల్కటూర్ గ్రామవాసి భాగ్యలక్ష్మి కి అందజేశారు. ఈ సందర్భంగా తన కూతురు వివాహానికి ఎలాంటి అడ్డంకులు కలగకుండా ఆర్థిక సాయం చేసిన బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, జీవితాంతం రుణపడి ఉంటామని భాగ్యలక్ష్మి కాంగ్రెస్ నాయకుల కు విన్నవించడం జరిగింది. అంతేకాకుండా తాము పేద కుటుంబానికి చెందిన వారమని, వివాహానికి సైతం ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వచ్చేలా చూడాలని గ్రామ కాంగ్రెస్ నాయకులకు భాగ్యలక్ష్మి విన్నవించారు.

## కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుంది

**–రుణమాఫీ పట్లా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించగలరు**
**–జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్**
**–మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 20, సిద్దిపేట జిల్లా కేంద్రంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంత్ రావు,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ నిర్వహించిన సభకు మర్కుక్ మండల కాంగ్రెస్ ముఖ్య నేతలు మండల కేంద్రం నుండి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్, మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి నేతృత్వంలో సిద్దిపేట శివారులో పొన్నాల దగ్గర ఉన్నటువంటి రాజీవ్ గాంధీ విగ్రహానికి మైనంపల్లి హనుమంతరావు పూలమాల వేసి భారీ ర్యాలీగా పాత బస్టాండ్ వరకు వెళ్లడం జరుగుతుందని అన్నారు.రైతన్నల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,రైతు రుణమాఫీ విషయం పట్ల రైతులు ఆందోళన చెందవద్దని ప్రతి ఒక్క రైతుకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో రుణమాఫీ జరుగుతుందని అన్నారు.అనంతరం మండల కేంద్రం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నిదానదాలతో బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు శంకర్ సేటు,యూత్ అధ్యక్షులు నర్సింలు పాతూరు గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింలు,కనకయ్య,రవి, నర్సింలు కార్తీక్,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిట్లంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 20 కామారెడ్డి జిల్లా పిట్లశీ మండల కేంద్రంలో మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జూకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు బొడ్ల రాజు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ హయాంలో దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశాభివృద్ధికి ఆయన పాటు పడ్డారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లంకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జె .హనుమాన్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే. శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్న మోహన్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఏర్గట్ల లో రైతుల రుణమాఫీపై ధర్నా నిరసన

## –షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న రైతులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 20 : నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం కేంద్రంలో రైతు రుణమాఫీ పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తాయి. ఏర్గట్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన,రుణమాఫీ కానీ రైతులందరూ మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అమర వీరుల స్థూపం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయాలని లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు. ధర్నా జరుగుతున్న ప్రదేశానికి ఏఈఓ మనీషా రావడంతో ఆమెకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... రైతు రుణమాఫీ కానీ వారు వారి వివరాలను మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో అందించాలని,కచ్చితంగా అందరికి రుణమాఫీ జరుగుతుందని సర్ది చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అజ్ఞాత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే స్పందించవద్దు

## –దుబ్బాక సిఐ శ్రీనివాస్

దుబ్బాక:ఆగస్టు20,(తెలంగాణ కెరటం) అజ్ఞాత వ్యక్తుల నుంచి మీకు డ్రగ్స్ పార్సిల్స్ వచ్చాయంటూ, డ్రగ్స్ వాడుతూ మీ కుటుంబ సభ్యులు పోలీసులకు పట్టుబడినట్లు ఎవరికైనా ఫేక్ ఫోన్ కాల్స్ వస్తే స్పందించవద్దని, తక్షణమే స్థానిక పోలీసులను గాని, టోల్ ఫ్రీ నెంబర్ 1930కు గాని సంప్రదించాలని దుబ్బాక సిఐ పాలెపు శ్రీనివాస్ తెలిపారు.



మంగళవారం దుబ్బాక సిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలకు ఎంతోమంది అమాయకులు బలవుతున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు మీ కుటుంబ సభ్యులు, బంధువులు డ్రగ్స్ సరఫరా చేస్తూ దొరికిపోయారని, డ్రగ్స్ పార్సిల్స్ మీ పేరుపై వచ్చాయంటూ తెలియని ఫోన్ నంబర్స్ నుంచి చేస్తున్న ఫేక్ ఫోన్ కాల్స్ కు భయపడవద్దని, వారి ఫోన్ కాల్స్ కు స్పందించవద్దన్నారు. సైబర్ మోసగాళ్లు ఏ మాత్రం అనుమానం రాకుండా పోలీసుల మంటూ నకిలీ ఐడి కార్డులు, ఫేక్ ఎఫ్ఐఆర్ కాపీలను సృష్టించి, పలువురు బాధితుల ఫోన్లకు పంపిస్తూ, వారిని భయభ్రాంతులకు గురిచేసి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దానితోపాటు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ, ఇంట్లోనే ఉండి ఉద్యోగం చేసుకుంటూ లక్షలు సంపాదించవచ్చంటూ, షేర్ మార్కెట్లో పెట్టుబడి పెడితే అతి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు వస్తాయంటూ వచ్చే మోసపూరిత ఫోన్ కాల్స్ కు స్పందించవద్దని కోరారు.ఎవరైనా ఇలాంటి మోసాలకు గురైతే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంతం రాజం జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,20 : కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లు కొంతం రాజంను శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కొంతం రాజం ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మునుముందు మరెన్నో ఉన్నత పదవులు ఆశించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నజీముద్దీన్, నజ్జు, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, సహాయ కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబెర్ ఓలెపు రాజేష్, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, నేమూరి భూమయ్య, శ్రీరాములు అమరేందర్, తెడ్డు విజయ్, సోగ్రాభి, గడీల అశోక్, సైదుల గంగాధర్, మ్యాదరి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ బొల్లె నరసయ్య, ఉరుమడ్ల వెంకటి, కాశిరెడ్డి వెంకటరెడ్డి, సమీద్ జక్కుల ప్రసాద్ బోలుమల్ల శ్రీనివాస్, నేతి శ్రీనివాస్, మొజిబిత్, శ్రీకాంత్, దండిగ కిషోర్, నరహరి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మా ధ్యేయం

## –వర్కింగ్ జరలిస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి కరుణాకర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,20 : రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ఆ సంఘం నాయకులు తాడూరు కరుణాకర్, శివనాద్రి ప్రమోద్ కుమార్, టి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల ఐబి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో కోరుట్ల ప్రెస్ క్లబ్, మన కోరుట్ల ప్రెస్ క్లబ్ లకు చెందిన సుమారు 40 మంది జర్నలిస్టులు డబ్ల్యూజెఐలో చేరేందుకు నిర్ణయించారు. కోరుట్ల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, మన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉరుమడ్ల శ్రీనివాస్ డబ్ల్యూజేఐ లో తమ చేరికను ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ నాయకుడు తాడూరి కరుణాకర్ మాట్లాడుతూ ఆరు దశాబ్దాలు జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న సంఘాలు గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు తీసుకురాలేకపోయాయని విమర్శించారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా పట్ల జర్నలిస్టుల్లో కనబడుతున్న ఆదరణ చూసి కుంభకర్ణ నిద్రలో ఉన్న కొన్ని సంఘాల నాయకులు నిద్రలేచి జర్నలిస్టుల చెంతకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ జర్నలిస్టుల వేతన వ్యవస్థ గురించి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు
తమ సంపాదకత్వంలో, నేత్రుత్వంలో ఉన్న పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు వేతన వ్యవస్థను ఎందుకు అమలు చేయలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో సంఘాలకు అతీతంగా జర్నలిస్టులందరికీ న్యాయం జరిగే విధంగా సంక్షేమ, ఇతర పథకాల అమలుకు సంబంధించి సమగ్ర విధానం రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో సంఘాల గుత్తాధిపత్య ధోరణికి స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని, రాష్టంలోని యావత్ జర్నలిస్టులు ఒకే సంఘం గొడుగు నీడలో లేరనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. గ్రామీణ జర్నలిస్టుల వృత్తి భద్రత, ఆరోగ్య బీమా, అక్రిడిటేషన్లు నివేషణ స్థలాల విషయంలో కలిసి వచ్చే అన్ని సంఘాలతో కలిసి ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ల విషయంలో ఇటీవల రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రభుత్వం గౌరవించాలని, జర్నలిస్టుల అక్రిడేషన్ల విషయంలో మీడియా అకాడమీ పెత్తనానికి స్వస్తిపలకాలని, చిన్న, మధ్య తరహా పత్రికలకు న్యాయం జరిగేలా సమాచార మంత్రిత్వ శాఖ నేరుగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టపెల్లి రమణ, నటరాజ్, విజయ్ పాటిల్, శంకర్, నాగరాజ్, గంగాధర్ కొటేష్, ప్రేమ్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల పేదలకు న్యాయం

## –ముప్పై ఏళ్ల పోరాటానికి నేటికీ సాకారం

## –దొమ్మాట దేవారాజు

దుబ్బాక:ఆగస్టు20,(తెలంగాణ కెరటం) మందకృష్ణ చేసిన 30 ఏళ్ల పోరాటం నేటికి సాకారం అయిందని దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన కులాలకు లబ్ది చేకూరుతుందని దళిత దొమ్మాట దేవారాజు అన్నారు.



గురువారం ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో ఈ తీర్పును వెలువరించిందుకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, 30 ఏళ్లుగా ఏబిసిడి వర్గీకరణకు పోరాటం చేసిన మందకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల వైపు పేద వర్గాల వైపు న్యాయం నిలబడిందని ఈ 30 ఏళ్ల పోరాటంలో ధర్మమే గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు.

# నేడు జరిగే భారత్ బందును విజయవంతం చేద్దాం.

## –కాల్వ నరేష్

దుబ్బాక:ఆగస్టు20,(తెలంగాణ కెరటం) కేంద్ర ప్రభుత్వం నుండి వైఖరికి నిరసనగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా. జాతీయ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నేడు భారత్ బంద్ నిర్వహించడం జరుగుతుంది అని



తెలిపారు.దుబ్బాక పట్టణంలో మరియు మండలంలోని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కంగ్టి సిద్దేశ్వర ఆలయంలో ఉండి చోరి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు20) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ కంగ్టి మండల కేంద్రంలోని సిద్దేశ్వర ఆలయంలో అర్ధరాత్రి ఉండి చోరీ. మంగళవారం ఉదయం అర్చకులు నిత్య పూజలు కోసం రాగా చోరీ విషయం వెల్లడైంది. శ్రావణమాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో నిత్యం వచ్చి తమ కానుకలు ఉండిలో సమర్పిస్తున్నారు. దొంగలు పసిగట్టి ఉండిని పగలగొట్టి అందులో ఉన్న నగదు, ఆభరణాలు ఎత్తుకెళ్లారు. స్థానిక ఆవరణలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతోనే చోరీకి పాల్పడ్డారని భక్తులు తెలిపారు

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 20 దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతిని పురస్కరించుకొని బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ, భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునికత, సాంకేతిక, సమాచార విప్లవం వైపు నడిపించరాని, ఆయన నాయకత్వం ద్వారా భారతదేశం ఒక డిజిటల్ యుగం వైపు అడుగులు వేసిందని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి, ప్రగతిని సాధించాలనే ఆశయంతో పని చేశారని, రాజీవ్ గాంధీ గారి ఆశయాలకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగాల శ్రీనివాస్, బోనాల మల్లేశం, పులి సంతోష్ గౌడ్, అక్కరవేణి పోచయ్య, మహంకాళి ప్రవీణ్, బండిపెల్లి రాజు, చిలివేరి శ్రీనివాస్ రెడ్డి, జెల్ల ప్రభాకర్, కొంకటి రాములు, భైర సంతోష్, బొనగం రమేష్ గౌడ్, చింతకింది పర్శరాములు, ఇస్కిల్ల ఐలయ్య, మచ్చ రాజేశం, చెట్టి రాజు, కుంట హరికృష్ణ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శునకాల పెరుగుదల నియంత్రణపై సమావేశం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 20: మున్సిపల్ పరిధిలో శునకాల పెరుగుదల నియంత్రణపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అంగడి వేలం పాట నిర్వహించిన అనంతరం కమీషనర్ నాగేందర్ వార్డులలో తిరిగి సమస్యలు తెలుకున్నారు. అంగడి బజార్ లో రోడ్డు పై నిలిచిన నీటి విషయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాన్ వెజ్ దుకాణదారులు చెత్తను మున్సిపల్ వాహనంలో వేయాలని ఆదేశించారు. స్వచ్ఛ, పచ్చ దనాన్ని అందరు పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ స్వరూపారాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు పశ్చిమడ్ల సతీష్,మాంగోలు చంటి, లింగం, మేనేజర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా పులి కృష్ణ

## –నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ





తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 20 : బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన పులి కృష్ణ ను నియామకం చేస్తూ, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున నియామక పత్రాన్ని నూతన పాలక వర్గానికి అందజేసి, అభినందించారు. వైస్ చైర్మన్ గా చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు గా పులి సంతోష్, బోనాల మల్లేశం, బండిపెల్లి రాజు, మచ్చ కుమార్ , పుల్ల పోచయ్య, మాతంగి అనిల్, న్యాలపట్ల కనుకయ్య , ఒడ్నాల నర్సయ్య, నల్ల చంద్రారెడ్డి, చాడ మౌనిక, గుండా వెంకట్ రెడ్డి, బోయినిపల్లి కృష్ణారావు లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, నూతన పాలక వర్గం మరియు మండలలోని వివిధ గ్రామాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భారత్ బంద్




తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 20 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో బుధవారం నాడు బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులుచెటారి బాలరాజు తెలిపారు. అయనఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ బుధవారం నాడునిర్వహిస్తున్న బందు కార్యక్రమంలో అన్ని ప్రైవేట్ సంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రైవేటు పాఠశాలలు అన్ని బందులో పాల్గొని బందును విజయవంతం చేయాలని బాలరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్ యాక్టు పై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు

## –జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20: కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈనెల 23న మధ్యాహ్నం రెండు గంటలకు డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్ యాక్టు పై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్ యాక్టు కోసం సూచనలు, సలహాలు తీసుకోవడానికి వర్క్ షాప్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వర్క్ షాప్ కు రెవెన్యూ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మేనిఫెస్టో విడుదల చేసిన నేషనల్ కాన్ఫరెన్స్

**శ్రీనగర్ :** జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా సోమవారం శ్రీనగర్‌లో తమ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఆర్టికల్ 370తోపాటు 35ఏని పునరుద్దరిస్తామని ఆయన స్పష్టం చేశారు. వీటితోపాటు మరో 10 అంశాలను మేనిఫెస్టో జాబితాలో పొందు పరిచారు. ప్రజా భద్రత చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. అలాగే రాజకీయ ఖైదీలను విడుదల చేస్తామని తెలిపారు. భారత్, పాక్ మధ్య నిలిచిపోయిన చర్చలను పునరుద్దరిస్తామని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుక బడిన మహిళలకు ఏడాదికి 12 గ్యాస్ సిలెండర్లు అందజేస్తామన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాశ్మీర్ పండిట్లకు పూర్వ వైభవం తీసుకు వస్తామని తెలిపారు. పాస్‌పోర్టు సౌకర్యాన్ని సులభతరం చేస్తామన్నారు. ఇక జాతీయ రహదారులపై ప్రజలను, వాహనదారులను ఇష్టారీతిలో ఆపడం, తనిఖీలు నిర్వహించడం వంటి ఘటనలు నిరోధిస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంతోపాటు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. 90 స్థానాలున్న జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి



మూడు విడతలుగా... సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1వ తేదీన ఎన్నికల పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టనున్నాడనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# సీఎం సిద్ధరామయ్యకు తాత్కాలిక ఉపశమనం

**బెంగళూరు :** కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. ఆగస్ట్ 29వ తేదీ వరకు ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని ట్రయిల్ కోర్టును కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. ముడా కుంభకోణంలో సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఆ రాష్ట్ర గవర్నర్ తవర్‌చంద్ గెహ్లాత్ అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. గవర్నర్ ఆదేశాలను నిలిపివేయాలంటూ సీఎం సిద్దరామయ్య సోమవారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

ఈ రిట్ పిటిషన్‌పై సింగిల్ బెంచ్ జడ్జి హేమంత్ చందన్‌గౌడ్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీఎం సిద్దరామయ్య తరపు న్యాయవాదీ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలను వినిపించారు. ఆ క్రమంలో ఆగస్ట్ 29వ తేదీ వరకు సీఎం సిద్దరామయ్యను ఎలాంటి విచారణ జరప వద్దని న్యాయమూర్తికి వివరించారు. దీంతో న్యాయవాది సింఘ్వీ



వాదనలతో సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన గౌడ్ ఏకీభవించారు. దీంతో ఆగస్ట్ 29వ తేదీ వరకు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకో వద్దని ఆదేశించింది.

మైసూర్ నగరాభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణంలో సీఎం సిద్దరామయ్య ప్రమేయం ఉందంటూ.. సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ, టీజే అబ్రహం తదితరులు.. ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్ చేసేందుకు ప్రత్యేక కోర్టుకు గవర్నర్ తావర్ చంద్ గెహ్లాత్ ఆగస్ట్ 17వ తేదీన అనుమతి ఇస్తూ.. ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను వెంటనే రద్దు చేయాలంటూ సిఎం సిద్దరాయమ్య.. సోమవారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్‌ను సోమవారం సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన్ గౌడ్ విచారించారు. సీఎం సిద్దరామయ్యను ఆగస్ట్ 29వ తేదీ వరకు ప్రాసిక్యూషన్ చేయకూడదంటూ సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన్ గౌడ్ ఆదేశించారు. దీంతో సీఎం సిద్దరామయ్యనకు తాత్కాలిక ఉపశమనం లభించినట్లు అయింది.

## ఆమె నిర్మమతా బెనర్జీ

### దీదీ రాజీనామాకు బీజేపీ డిమాండ్

కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనకు బాధ్యత వహించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. సీఎం మమతా బెనర్జీని విధ్వంసకురాలిగా బీజేపీ ప్రతినిధి గౌరవ్ భాటియా అభివర్ణించారు. ఈ హేయమైన ఘటన అనంతరం ఆమె పేరును రాష్ట్ర ప్రజలు నిర్మమతా బెనర్జీగా మార్చేశారని ఎద్దేవా చేశారు. మమతా బెనర్జీ తన చేష్టలతో సమాజానికి సేవ చేసే ఓ యువ డాక్టర్ గౌరవాన్ని మంటగలిపారని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టబద్ధ పాలనకు దీదీ పాతరేశారని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ నేరంలో ఆధారాలను స్వయంగా సీఎం చెరిపివేయడం హేయమని అన్నారు. దేశ రాజ్యాంగాన్నే ఆమె నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. విద్యార్థులను కాపాడాల్సిన మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ తన విధులను నిర్వర్తించడంలో విఫలమయ్యారు

# చర్చలు జరగలేదు: బాబులాల్ మారండి

జేఎంఎంలో సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి చంపై సోరెన్ కాక రేపారు. తనకు అవమానం జరిగిందని, సీఎల్పీ సమావేశం గురించి తెలియదని, సీఎం పదవికి రాజీనామా చేయాలని కోరడంతో షాక్ తిన్నానని సోరెన వివరించారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందే పార్టీ మారతానని హింట్ ఇచ్చారు. ఏ పార్టీ, ఎప్పుడు చెరతారనే అంశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. బీజేపీలో చేరతారనే ఊహాగానాలు మాత్రం జోరందుకున్నాయి.

బీజేపీలో చేరతారా..?

చంపై సోరెన్ జార?ండ్ నుంచి ఢిల్లీ రావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. నేడో, రేపే పార్టీ మారతారాని జోరుగా ప్రచారం జరిగింది. వ్యక్తిగత కారణాలతో ఢిల్లీ వచ్చానని సోరెన్ వివరించారు. ఇదే అంశంపై జార?ండ్ బీజేపీ చీఫ్ బాబులాల్ మారండిని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. చంపై సోరెన్ బీజేపీలో చేరతారా..? ఎప్పుడు చేరతారని అడిగారు.

ఆయనే ప్రకటిస్తారు..

'చంపై సోరెన్ బీజేపీలో చేరే అంశానికి సంబంధించి ఇప్పటి



వరకు చర్చ జరగలేదు. చంపై సోరెన్ అనుభవం ఉన్న నేత, నిర్ణయాన్ని ఆయన ప్రకటిస్తారు. ప్రత్యేక జార?ండ్ రాష్ట్రం కోసం పోరాడిన వారిలో చంపై సోరెన్ ఒకరు. సోషల్ మీడియాలో చంపై సోరెన్ చేసిన పోస్ట్ చూసి బాధ కలిగింది. పార్టీలో జరిగిన అవమానంతో తీవ్రంగా బాధ పడ్డారు. సీఎం పదవి నుంచి తొలగించిన విధానం బాధ కలిగించింది. అందుకే పార్టీతో అంటిముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు అని' బాబులాల్ మారండి అభిప్రాయ పడ్డారు.

## కోల్‌కతా డాక్టర్ కేసుపై ఆప్ ఎంపీ హర్భజన్ సింగ్ లేఖ..

# స్పందించిన బెంగాల్ గవర్నర్

కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ ఆస్పత్రిలో ఆగస్టు 9న మహిళా వైద్యురాలిపై హత్యాచారం ఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఈ విషాద ఘటన విషయంలో మాజీ క్రికెటర్, ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు హర్భజన్ సింగ్ రాసిన గవర్నర్‌కు బహిరంగ లేఖ రాశారు. ఈ కేసు విషయంలో ఏం చర్యలు తీసుకున్నారని సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. దీనిపై స్పందించిన పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ రాష్ట్రంలోని వివిధ సంఘాల ప్రతినిధులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయంలో తీసుకున్న చర్యల గురించి తెలియజేయడానికి, ఈ విషయంలో వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి గవర్నర్ అత్యవసరంగా సమావేశమయ్యారు.

ఆసుపత్రులలో భద్రతా ప్రోటోకాల్‌లను బలోపేతం చేయడం, హింసాత్మక బాధితులకు తగిన సహాయాన్ని అందించడం వంటి చర్యలు తీసుకోవాలని హర్భజన్ సింగ్ లేఖలో కోరారు. ఆరోగ్య సంరక్షణ నిపుణులందరికీ సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించాలన్నారు. సురక్షితమైన పని వాతావరణాన్ని కోరుతూ సమ్మె చేస్తున్న వైద్యులకు రాజకీయవేత్తగా మారిన హర్భజన్ సింగ్ మద్దతు తెలిపారు. వైద్య సంఘం ఇప్పటికే సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో పని చేస్తుందని ఆయన చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో వారి భద్రత కూడా చాలా ముఖ్యమన్నారు. భయాందోళనల నేపథ్యంలో వారు పనిచేస్తున్నప్పుడు అంకితభావంతో తమ విధులను ఎలా నిర్వర్తిస్తారని ప్రశ్నించారు.

**రాజీపడే ప్రసక్తే**





ఈ నేపథ్యంలో హర్భజన్ సింగ్‌కు తీసుకున్న, తీసుకోవలసిన చర్యల గురించి గవర్నర్ వివరించనున్నారు. ఈ నేపథ్యంలో మహిళల భద్రత, గౌరవం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని గవర్నర్ అన్నారు. నేరస్తులకు చట్టపరంగా పూర్తి శిక్ష విధించి కఠినంగా శిక్షిస్తామని అన్నారు. ఇలాంటి విషాదాలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి స్త్రీ సురక్షితంగా, రక్షణగా భావించే సమాజాన్ని మేము సృష్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అయితే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, సీవీ ఆనంద్ బోస్ మధ్య విబేధాలు ఉన్న నేపథ్యంలోనే ఈ కేసు విచారణ ఆలస్యమవుతుందని పలువురు విమర్శలు చేస్తున్నారు.

**ఆగస్టు 9న దారుణం**

ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ ఆస్పత్రి సెమినార్ హాల్‌లో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేశారు. మూడో అంతస్తులో ఉన్న సెమినార్ హాల్‌లో ఈ ఘటన అర్థరాత్రి జరిగింది. ఆ సమయంలో ఆమె శరీరంపై చాలా చోట్ల గాయాలు కనిపించాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటన విషయంలో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను అరెస్టు చేశారు. దీంతోపాటు ఇతరుల ప్రమేయం కూడా ఉందని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. ఇప్పుడు ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరుపుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఈ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు తరలించాలని ఆదేశించారు. అవసరమైతే నిందితులకు మరణశిక్ష విధిస్తామని చెప్పారు.

## మరోసారి విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఆయన రేపు, ఎల్లుండి యూరోపియన్ దేశం పోలెండ్ లో పర్యటించనున్నారు. ఓ భారత ప్రధాని పోలెండ్ పర్యటనకు వెళుతుండడం 45 ఏళ్ల తర్వాత ఇదే ప్రథమం. మధ్య యూరప్ దేశాల్లో పోలెండ్ దేశం భారత్ కు ప్రధాన వాణిజ్య భాగస్వామిగా ఉంది. పోలెండ్ కు కు చెందిన దాదాపు 30 కంపెనీలు భారత్ లో వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అటు, పోలెండ్ లో భారత్ కు చెందిన 5 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక, పోలెండ్ పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ వెళ్లనున్నారు. ఈ నెల 23న ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్ స్కీతో మోదీ భేటీ కానున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఏడాదిన్నర కాలంగా దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మరింత ముదురుతున్న నేపథ్యంలో, మోదీ పర్యటనపై అందరి దృష్టి కేంద్రీకృతం కానుంది. చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని భారత్ ఎప్పటినుంచో చెబుతోంది. ఇప్పుడు మోదీ కూడా జెలెన్ స్కీతో సమావేశంలో అదే వైఖరికి కట్టుబడి ఉండే అవకాశాలున్నాయి. ఓ భారత ప్రధాని ఉక్రెయిన్ లో పర్యటించనుండడం 30 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి.

## కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం కేసు..

## నిందితుడికి నిజనిర్ధారణ పరీక్ష

కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ-ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌కి నిజనిర్ధారణ పరీక్ష (లై డిటెక్టర్ టెస్ట్) నిర్వహిచేంచేందుకు దర్యాప్తు సంస్థ సీబీఐకి కలకత్తా హైకోర్ట్ అనుమతి ఇచ్చింది. వైద్యురాలిపై హత్యాచారం జరిగినప్పటికీ ఆత్మహత్య చేసుకొని చనిపోయిందంటూ ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో ఈ నేరంలో ఇతరుల ప్రమేయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో నిందితుడికి నిజనిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ అధికారులు కలకత్తా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులు నిందితుడికి రేపు (మంగళవారం) పాలిగ్రాఫ్ టెస్ట్ నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు ఈ కేసుపై విచారణ ఆగస్టు 29కి వాయిదా వేస్తున్నట్టు కోర్టు ప్రకటించింది. కాగా హాస్పిటల్‌లో నేరం జరిగిన ప్రదేశంలో నిందితుడు సంజయ్ రాయ్ కదలాడడం సీసీటీవీ ఫుటేజీలో కనిపించింది. అయితే మృతురాలి శరీరంలో 150 గ్రాముల శుక్రకణాలు ఉన్నట్టు గుర్తించడం, ఆమె తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం అందించడంతో సామూహిక అత్యాచారం ఏమైనా జరిగిందా?, ఇంకెవరి పాత్రైనా ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ట్రిపుల్ తలాక్‌తో ముస్లిం

## మహిళల పరిస్థితిని దయనీయం



ట్రిపుల్ తలాక్‌ను నేరంగా పరిగణించే చట్టాన్ని సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం సమర్థించింది. ట్రిపుల్ తలాక్ ఆచారం ముస్లిం మహిళల పరిస్థితిని దయనీయంగా మార్చిందని పేర్కొంది. ఈ మేరకు సోమవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ట్రిపుల్ తలాక్ ఆచారం వివాహమనే సామాజిక సంప్రదాయానికి ప్రమాదకరంగా మారిందని పేర్కొంది. సుప్రీంకోర్టు 2017లో ఈ ఆచారాన్ని రాజ్యాంగ విరుద్ధమని పేర్కొందని తన అఫిడవిట్‌లో గుర్తు చేసింది. అయినప్పటికీ కొంతమంది ముస్లింలలో ఇప్పటికీ ఈ ఆచారం కొనసాగుతోందని సుప్రీంకోర్టుకు తెలిపింది. ట్రిపుల్ తలాక్ బాధితులు పోలీసులను ఆశ్రయించడం తప్ప మరో మార్గం లేకపోవడం... చట్టంలో శిక్షార్హమైన నిబంధనలు లేకపోవడంతో బాధిత మహిళల భర్తలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందని వెల్లడించింది. దీంతో పోలీసులు నిస్సహాయంగా మారిపోయారని పేర్కొంది. ట్రిపుల్ తలాక్ విడాకులను నిరోధించేందుకు కఠినమైన నిబంధనలు అవసరమని పేర్కొంది. ట్రిపుల్ తలాక్ విధానం చెల్లుబాటు కాదంటూ సుప్రీంకోర్టు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని, కాబట్టి ట్రిపుల్ తలాక్ విడాకులను నేరంగా పరిగణించాల్సిన అవసరం లేదని పేర్కొంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో కేంద్రం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది.

## ఉదంపూర్‌లో రెచ్చిపోయిన ముష్కరులు..

## కాల్పుల్లో సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వీరమరణం



జమ్మూ కశ్మీర్‌లోని ఉదంపూర్‌లో సోమవారం సీఆర్పీఎఫ్ బృందంపై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఓ ఇన్‌స్పెక్టర్ వీరమరణం పొందినట్లు సమాచారం. ప్రస్తుతం సంఘటనా స్థలంలో భద్రతా బలగాలను మోహరించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఉదంపూర్‌లోని రామ్‌నగర్లోని చీల్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ బృందం సాధారణ పెట్రోలింగ్‌ను నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కుల్దీప్ వీరమరణం పొందారని ఓ అధికారి తెలిపారు. అయితే, ఉగ్రవాదులకు స్థానికులు సహకారం అందిస్తున్నట్లుగా అధికారులు అనుమానిస్తున్నారు. ఇంతకు ముందు 7న ఉదంపూర్‌లోని బసంత్‌గఢ్ ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ప్రతికూల వాతావరణం, పొగమంచులో ఉగ్రవాదులు తప్పించుకున్నారు. ఉదంపూర్‌లోని బసంత్‌పూర్ ఎగువన ఉన్న అటవీ ప్రాంతంలో గత కొద్దినెలలుగా ఉగ్రవాదులు దాక్కున్నట్లుగా భావిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై బలగాలకు సమాచారం అందుతున్నది. అయితే, సహాయం అందించే వారు లేకపోతే అటవీ ప్రాంతంలో ఇంతకాలం దాక్కోవడం సాధ్యం కాదని ఆర్మీ వర్గాలు భావిస్తున్నాయి. సమాచారం మేరకు ఉగ్రవాదులు స్థానికంగా ఏదో ఒక ప్రదేశంలో ఆశ్రయం పొందుతున్నారని.. ప్రస్తుతం అడవులు, పర్వతాలు గుజ్జర్, బకర్వాల్‌లో అనేక శిబిరాలు ఉన్నట్లుగా అంచనా. ఉగ్రవాదులు బెదిరింపులకు పాల్పడుతూ భోజన ఏర్పాట్లు చేసుకుంటున్నారనే అనుమానాలు సైతం ఉన్నాయి. గత ఏప్రిల్ నుంచి ఈ ప్రాంతంలో ఉగ్రవాద కదలికలపై భద్రతా బలగాలకు సమాచారం ఉన్నది.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net